నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 19 ఏప్రిల్ 2024 11 పేజీలు




# దేశంలో ప్రజాస్వామ్యం ఇబ్బందుల్లో ఉంది

- పది సంవత్సరాల బిజెపి, బిఆర్ఎస్ పాలనలో తెలంగాణకు అన్యాయం
- రాముడి పేరు చెప్పి ఓట్లు అడుగుతున్న బండి సంజయ్
- శ్రీరాముడు అందరివాడు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దేశంలో ప్రజాస్వామ్యం ఇబ్బందుల్లో ఉందని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం కరీంనగర్ నగరంలోని (మిగతా 2లో)



# ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**సూర్య ధర్మపురి:**

ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల (మిగతా 2లో)

# ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

- కరీంనగర్ స్థానానికి రెండు నామినేషన్లు దాఖలు
- పెద్దపల్లి స్థానానికి నలుగురు స్వతంత్రులు నామినేషన్లు దాఖలు..

2 లో..




# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బీ ఫారంలు అందజేసిన కేసీఆర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2 లో..





# పంద్రాగస్టులోపు రూ. 2 లక్షల రుణమాఫీ పెద్ద బోగస్

- కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను ఎన్నడైనా చూశారా?
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్

**సూర్య కొడిమ్యాల**

'వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఎన్నికలు రావడంతో 'ఇప్పుడు ఓటేయండి. ఆగస్టు 15లోపు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పడం పెద్ద బోగస్' అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అని మండిపడ్డారు. "రైతులు ఆరుగాలం పండించిన వడ్లకు రూ.500 బోనస్ కూడా ఇవ్వలేనోడు తాలు, తరుగు, తేమ లేకుండా వడ్లు కొనలేనోడు.. ఏకంగా రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామంటే నమ్మేదెవరు? "అంటూ మండిపడ్డారు.. ఇండ్లు లేని పేదలకు ఇండ్ల (మిగతా 2లో)





# కన్నుల పండుగగా రాములోరి పట్టాభిషేకం

**సూర్య ఇల్లందకుంట**

2 లో..

# దేశంలో ప్రజాస్వామ్యం ఇబ్బందుల్లో ఉంది

(మొదటి పేజి తరువాయి)

ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మార్నింగ్ వాక్ చేస్తూ, వాకర్సును కలుస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయమని కోరుతూ ఎన్నికల ప్రచారం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పది సంవత్సరాల బిజెపి, బిఆర్ఎస్ పాలనలో కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి ఏమైనా ఇచ్చినారా, విభజన హామీలను అమలు చేయని బిజెపి ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రాన్ని పార్లమెంటు తలుపులు మూసి ఏర్పాటు చేశారని చెప్పిన నరేంద్ర మోడీ, ఈరోజు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు? అని ప్రశ్నించారు. నరేంద్ర మోడీ అమరవీరులను ,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కించపరిచినారు. హిందూ భక్తుడిని అని చెప్పుకుంటున్న బండి సంజయ్ ఉమ్మడి జిల్లాలోని ప్రముఖ దేవాలయాలైన వేములవాడ, కొండగట్టు ,ధర్మపురి ,కాళేశ్వరం దేవాలయాలకు ఎందుకు ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని ప్రశ్నిస్తున్ననని అన్నారు. మేము కూడా రాముడి భక్తులం నిన్న శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించినాము, శ్రీరాముడు అందరివాడు, రాముడు ఫోటోతో పాటు నరేంద్ర మోడీ బండి సంజయ్ ఫోటోతో కూడిన ఫోటోలను ఇంటింటికీ పంపిణీ చేస్తూ ఓట్లు అడుగుతున్నారు ఇది సిగ్గుచేటు అని అన్నారు. ఆగస్టు 15 తర్వాత రైతు రుణమాఫీతో పాటు ఇంకా మిగిలి ఉన్న హామీలను అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నేను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు తిరుపతికి వారానికి రెండు రోజుల రైలు ప్రయాణ సౌకర్యం కల్పిస్తే, దీన్ని రోజువారిగా చేయించలేని దద్దమ్మ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ,వినోద్ కుమార్ అని అన్నారు.ఎలక్ట్రో బాండ్ల ద్వారా అవినీతి డబ్బులు తీసుకుంటున్న నరేంద్ర మోడీ, పరోక్షంగా అవినీతిని ప్రోత్సహించినట్టే. ఉదాహరణకు శరత్ చంద్రారెడ్డి 500 కోట్ల వాళ్లు బిజెపి పార్టీకి ఇవ్వడం ఇందుకు నిదర్శనం అని అన్నారు.

# ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి

(మొదటి పేజి తరువాయి)

సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ, నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ రమణ రావు, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థి వంశీలు పాల్గొన్నారు. సమావేశానికి ముందు పెద్దపెల్లి పార్లమెంట్ ఎంపి అభ్యర్థి వంశీ, లక్ష్మణ్ కుమార్‌లు ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీని భారీ మెజారిటీతో గలిపించేందుకు మేమందరం కలిసి కట్టుగా పనిచేస్తామని అన్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నడూ ధర్మపురి నియోజక వర్గ రైతాంగాన్ని గురించి ఆలోచించలేదని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు తలపున గోదావరి ఉన్న మన నీళ్ళు మనకు రాకుండా సిద్దిపేటకు, గజ్వేల్ కి నీళ్ళు తీసుకెళ్ళిన మంత్రి హెూదాలో కొప్పుల ఈశ్వర్ కనీసం స్పందించలేదన్నారు. కాళేశ్వరం లింక్ 2 పేరుతో పేద రైతులకు సంబందించిన పోలీసులను పెట్టి భూములను బలవంతంగా లాక్కున్న కొప్పుల ఈశ్వర్ రైతుల గురించి ఎన్నడూ పట్టించుకోలేదన్నారు. అలాంటి కొప్పుల ఈశ్వర్ ఇప్పుడు రైతుల గురించి దొంగ దీక్షలు చేయడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన 5 గ్యారంటీ లను కచ్చితంగా అమలు చేసి తీరుతామని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సంగానబట్ల దినేష్, ఉపాధ్యక్షులు, వేముల రాజేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పంద్రాగస్టులోపు రూ.2 లక్షల రుణమాఫీ పెద్ద బోగస్

(మొదటి పేజి తరువాయి)

జాగాతోపాటు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని, మహిళలకు నెలనెలా రూ.2,500లు అకౌంట్లో జమ చేస్తామని, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇస్తామని, వృద్దులు, వికలాంగులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని నమ్మించి మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. 6 గ్యారంటీలపై నిలదీయాల్సిన బీఆర్ఎస్ పార్టీ నేతలు తాము చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ తో కుమ్మక్కయారని విమర్శించారు. అందులో భాగంగానే 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తనకు టచ్ లో ఉన్నారని కేసీఆర్ చెబుతుంటే 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని సీఎం చెబుతూ 6 గ్యారంటీలపై ప్రజల్లో జరుగుతున్న చర్చను దారి మళ్లించే కుట్రకు తెరదీశారని మండిపడ్డారు.. చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాలకు విచ్చేసిన బండి సంజయ్ కుమార్ సమక్షంలో గౌరపూర్, దమ్మయ్యపేట, కొడిమ్యాల, నాచుపల్లి, హిమ్మత్ నగర్ లకు చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీజేపీలో చేరారు. ఈ సంధర్భంగా ఎంపి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ బీజేపీ బంపర్ మెజారిటీతో గెలవబోతోంది. రాజకీయాలతో సంబంధం లేని యువత సైతం ఇదే చెబుతోంది. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు కూడా బీజేపీకి ఓటేయాలని భావిస్తున్నారు. మోదీ పాలనలోనే దేశం సురక్షితంగా ఉంటుందని దేశమంతా నమ్ముతోంది అని అన్నారు.కరీంనగర్ లో రూ.12 వేల కోట్లతో అభివృద్ధి చేసిన. అయినా కొంతమంది అడ్డగోలుగా మొరుగుతున్నరు. వాళ్ల తీరును చూసి ప్రజలు చీదరించుకుంటున్నారనే విషయాన్ని గుర్తించకపోవడం వాళ్ల మూర?త్వం అని అన్నారు.కాంగ్రెస్ అభ్యర్థిని మీరెప్పుడైనా చూశారా? మీకెప్పుడైనా కలిశారా? బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నడైనా మిమ్ముల్ని కలిశారా?... తనకు తాను స్వయం ప్రకటిత మేధావిగా చెప్పుకుంటారు.. ఆయనను సొంత పార్టీ కార్యకర్తలే పట్టించకోవడం లేదు కార్యకర్తలు, నాయకులను కూడా గుర్తు పట్టలేని మేధావి ఆయన అని అన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు శ్రీరాముడి పేరు చెబితే భయం పట్టుకుంది. కేటీఆర్ ఏకంగా రాముడిని మొక్కే బీజేపీని తొక్కాలని అంటున్నరు. అంటే రాముడి భక్తులను తొక్కుతాననంటే చూస్తూ ఊరుకుందామా? కాంగ్రెసోళ్లు కూడా రాముడి పేరు వింటే వణికిపోతున్నరు బీజేపీ బరాబర్ రాముడి పేరుతో ప్రజల్లోకి వెళతాం.. కాంగ్రెస్ కు చేత నైతే బాబర్ పేరుతో జనంలోకి వెళ్లాలనీ అన్నారు.

# కన్నుల పండుగగా రాములోరి పట్టాభిషేకం

**సూర్య, ఇల్లందకుంట**

అపర భద్రాద్రి గా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో గురువారం రాములోరి పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా జరిపారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు, పండితుల వేద మంత్రోత్సరణల మధ్య ఈ కార్యక్రమం కొనసాగింది. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి పట్టాభిషేకాన్ని కనులారా చూసేందుకు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని భక్తజనం ఆద్యంతం రెప్ప వాల్చకుండా వీక్షించారు. ఆలయ ప్రాంగణం శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగింది. పట్టాభిషేకానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో కందుల సుధాకర్ అన్ని ఏర్పాట్లు



చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ఎంపీ స్థానానికి గురువారం రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. కరీంనగర్ లోని విద్యానగర్ కు చెందిన కోట శ్యాం కుమార్,గంగాధర్ మండలం గట్టుబూత్కూరు గ్రామానికి చెందిన పొత్తూరి రాజేందర్ స్వతంత్ర అభ్యర్థులుగా ఎంపి స్థానానికి పోటీ చేసేందుకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పమేలా సత్పతికి నామినేషన్ పత్రాలు అందజేశారు.



# తొలిరోజు జోరుగా నామినేషన్లు...

- పెద్దపల్లి స్థానానికి నలుగురు స్వతంత్రులు నామినేషన్లు దాఖలు
- నేడు నామినేషన్ దాఖలు చేయనున్న బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభం కాగా పెద్దపల్లి లోక్సభ నియోజకవర్గానికి సంబంధించి మొదటి రోజు నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయని పెద్దపెల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ తెలిపారు. పెద్దపల్లి ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నలుగురు స్వతంత్ర అభ్యర్థులు దూడ మహిపాల్, దుర్గం రాజకుమార్, నూకల నవీన్, అక్కపాక తిరుపతి లు నామినేషన్లు వేశారు. రెండో రోజు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తన తొలి సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కేటీఆర్ హాజరుకానున్నారు. ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని, ప్రభుత్వ పని దినాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి చాంబర్ వద్ద నామినేషన్లు స్వీకరించనున్నట్లు, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటీని, ఏప్రిల్ 29 వరకు ఉప సంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా "బీ" ఫారం అందుకుంటున్న బి వినోద్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



హైదరాబాద్ తెలంగాణ భవన్ లో కెసీఆర్ నుండి కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా "బీ" ఫారన్ని బోయినపల్లి వినోద్ కుమార్ అందుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు ,నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బీ-ఫారం తీసుకున్న కొప్పుల ఈశ్వర్

**సూర్య-గోదావరిఖని:**

బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చేతుల మీదుగా పార్టీ బీ-ఫారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ టి.భాను ప్రసాద్ రావు, జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, నాయకులు ఓరుగంటి రమణారావు, రాకేష్, గంట రాములు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం ఉదయం నామినేషన్ పత్రాలను సైతం ఈశ్వర్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున జరగబోయే రోడ్ షోలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హాజరుకానున్నారు.



# ఆయన... 61ఏళ్ల కుర్రాడు.....

## రేసుగుర్రం లా పరుగు దృఢత్వానికి మారుపేరు రాజిరెడ్డి

**సూర్య, హుజురాబాద్**

ఆయన వయస్సు 61 సంవత్సరాలు..... కానీ మైదానంలో దిగాడండే రేసుగుర్రంల పరిగే... పరుగు.. రన్నింగ్ లో ఆయనను దాటిపోవాలంటే 20 ఏళ్ల యువకులు కూడా ఓడిపోతారు. మైదానంలో ఆయన నడుస్తుంటే శతాబ్ది ఎక్స్ ప్రెస్ తో పోలుస్తారు. ఆయన తో పోటీ పడాలంటే అందరూ జంకుతారు... హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో తెల్లవారుజామున ఆయన అడుగు పెట్టాడంటే చిన్నా... పెద్ద అనే తేడా లేకుండా అందరిని పేర్లు పెట్టి పిలుస్తూ తన వెంట రన్నింగ్ చేయమంటాడు... ఆప్యాయంగా పిలుస్తూ వ్యాయామం పట్ల ఆసక్తిని కలిగి స్తుంటాడు ఆయన గ్రౌండ్ లో ఉన్నాడంటే అదొక సంచలనం, వ్యాయామం చేయకుండా ఎవరిని వదిలిపెట్టరు. నా బడిలో ఫ్రీ అడ్మిషన్ అంటూ అందరిని వ్యాయామం చేయమంటారు..... ఆసు పత్రికి పెట్టే డబ్బులు అవసరం ఉండవు... ఆరోగ్య మే మహాభాగ్యము.... ఆరోగ్యానికి మించిన సంప ద లేదు... మనం ఆరోగ్యంగా ఉంటేనే మన జీవి తానికి పరమార్ధం అని రాజిరెడ్డి అంటారు. నా బడిలో చేరాలంటే ఆరు నెలల్లో మొత్తం మారి పోతారని, అనారోగ్యంతో వచ్చినవారు ఆరోగ్యంతో వెళ్తారని చెప్తారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో జన్మించిన కొన్ని రాజిరెడ్డి 1984లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఉద్యో గంలో చేరారు. ప్రస్తుతం కరీంనగర్ మండలంలో దుర్శేడ్ జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. రాజిరెడ్డికి కబడ్డీ, కోకో, వాలీబాల్ లాంటి క్రీడలతో పాటు వ్యాయామం, యోగా అంటే ప్రాణం. ఆయనకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం గ్రౌండ్ లో గడపకపోతే, గ్రౌండ్ లో ఉన్న పిల్లలకు నేర్పకపోతే మనసులో మనసు ఉండదు.







**ఆయన శిష్యులంతా ఎస్ఐలు... పోలీసులే.....**

ఆయన వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఏ పాఠశాలలో పనిచేసిన ప్రతిరోజు హుజురాబాద్ ఉన్నత పాఠశాల మైదానంలో యువతి, యువకులకు ఫిట్ నెస్ లో శిక్షణ ఇవ్వడం ఆయన అలవాటు. ఫిట్ నెస్ తో పాటు యోగా లో శిక్షణ ఇస్తారు. గత పదేళ్లలో పోలీసు ఉద్యోగం కోసం శిక్షణ పొందిన వందలాది మంది కానిస్టేబుళ్లుగా, ఎస్ఐ లుగా సెలెక్ట్ అయ్యారు. మిలటరీ లో కూడా ఆయన శిక్షణ వల్ల ఉద్యోగం పొందిన వారు ఉన్నారు. కరోనా మొదటి దశ తర్వాత ఫిట్ నెస్ కోసం పోలీసులకు సైతం ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఇటీవల ఎస్ఐ, కానిస్టేబుల్ శారీరక దృఢత్వ పరీక్షల కోసం పలువురు యువతి, యువకులకు ఉచితంగా ఆయన శిక్షణ ఇవ్వగా సుమారు 50 మంది వరకు క్వాలిఫై అయ్యారు.

**మనసుకు రిటైర్ లేదు - కొన్ని రాజిరెడ్డి.......**

30 సంవత్సరాలుగా నేను పనిచేసే పాఠశాలలో చదివే పిల్లలను క్రీడల్లో రాణించేలా తయారు చేస్తున్నానని, నేను ఉద్యోగంలో రిటైర్ అయిన ప్పటికీ మనసుకు రిటైర్ లేదని, గ్రౌండ్ కు వచ్చే వారికి ఫిట్ నెస్ రావడం కోసం నా శక్తి ఉన్నంత వరకు శిక్షణ ఇస్తానని తెలిపారు. యోగా లో కూడా శిక్షణ ఇస్తానని తెలిపారు.

## పేదలకు అన్నదానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మేము సైతం యువసేన ఫౌండేషన్, అలయన్స్ మేము సైతం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, పిల్లలకు టవల్స్ పంపిణి చేసారు. గురువారం వెంకట్ సింజిత్ వర్మ పుట్టినరోజు సందర్భంగా వారి యొక్క తల్లిదండ్రులు సుమారు 200 మందికి అన్నదానం నూతన వస్త్రాలు పంపిణీకార్యక్రమం చేయడం జరిగింది. ఇలా ప్రతి ఒక్కరూ పుట్టినరోజు సందర్భంగా ఎవరైనా లేని వారికి సహాయం కానీ ఆకలితో అలమటించే వారికి అన్న ప్రసాద వితరణ చేయాలి అనే ఉద్దేశంతో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ ,రూప,హనురూపు రమేష్ పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ గా హైమద్ అలి నియామకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ గా సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అయిన మహమ్మద్ హైమద్ అలీ ని నియమిస్తూ మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా బీసీ, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణకి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ కి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ కి, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఏ.మోసీన్ కి, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ కి హైమద్ అలీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, వీణవంక**



గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పాలకురాలు ఎం.కె లక్ష్మి అన్నారు. గురువారం వీణవంక మండల కేంద్రంలోని నూతన గ్రంథాలయ భవనంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాలు వాటి ఉపయోగం పై ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 60 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలకురాలు మాట్లాడుతూ వేసవి కాలంలో సమయాన్ని గ్రంథాలయంలో కేటాయించుకోవాలని, పుస్తక పఠనశక్తినీ పెంపొందిం చుకుని, చిన్న తనంలోనే పోటీ పరీక్షల పై అవగాహన పెంపొందించుకొని కోరారు. తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చుకొంటూ ప్రభుత్వ ఉద్యోగాలు సాదించుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయుడు లింగయ్య పాల్గొని మీకు అందుబాటులో ఉన్న గ్రంథాలయాల్లో సభ్యత్వం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సేవకురాలు పద్మ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచితాలు కాదు చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కావాలి

### -బీసీ సంక్షేమ సంఘం డిమాండ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రజలకు ఉచితాలు ఇవ్వడం కాదు చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలుకు చట్టం చేస్తామని హామి ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు కోరారు.గురువారం కరీంనగర్ లోని జ్యోతి నగర్ లోని బీసీ సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి దుంపటపల్లి మురళీ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ దేశంలోని 70 కోట్ల మంది బీసీల ఆకాంక్షలను ప్రతి జాతీయ పార్టీ పరిగణనలోకి తీసుకొని వారి మ్యానిఫెస్టోలో చేర్చాలని కోరారు.బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో బీసీల ఊసే ఎత్తక పోవడం ఆ పార్టీకి బిసిలపై ఉన్న వ్యతిరేక వైఖరికి నిదర్శనమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో బీసీలకు చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించే డిమాండ్ చేర్చక పోతే ఆ పార్టీ కూడా బీసీల వ్యతిరేకమని ఎన్నికల్లో ఆ పార్టీ నీ కూడా బీసీలు బొంద పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.కరీంనగర్ జిల్లాలోనీ బీసీ ఆల్ ఇండియా సేవా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గా చెప్పుకునే వ్యక్తి బీసీ ఉద్యమకారులను కించపరిచే విధంగా మాట్లాడడం మానుకోవాలని లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషిని , సరోజన , మనోజ్ కుమార్, మెరుగు రవి తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఐటి నోటీసులు జారీ చేసిన ఆర్ఎంపి

**సూర్య శంకరపట్నం**



బాధితులకు ఐటీ నోటీసులు పంపించిన ఆర్.ఎం.పి సంఘటన గురువారం తెలిసింది, శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన ఓ ఆర్ ఎం పి డాక్టర్ గత 15 సంవత్సరాలుగా ఈ గ్రామంలో డాక్టర్ గా చెల్లమణి అవుతు ఉంటున్నారు. గ్రామంలో చిట్టీలు నడుపుతూ అందరితో స్నేహంగా ఉంటున్నాడు నమ్మిన గ్రామస్తులు అతని వద్ద చాలామంది చిట్టీలు వేశారు. కొంతమంది అప్పులు కూడా ఇచ్చినట్లు సమాచారం, దీన్ని ఆసరాగా చేసుకొని అతను గత నెల 15 రోజుల నుంచి చెప్పా పెట్టకుండా ఆర్ఎంపీ డాక్టర్ గ్రామాన్ని విడిచి వెళ్లిపోయారు. ఇతను గురించి చిట్టి బాధితులకు ఆచూకీ తెలియనివ్వడం లేదు బాధితులు అతనికి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేసి నేను ఇక్కడ ఉన్న అక్కడ ఉన్న అంటూ తప్పుడు సమాచారాలు ఇస్తున్నాడు, దీంతో చిట్టీలు, వేసినవారు డబ్బులు ఇచ్చినవారు, అతను కనపడక పోయేసరికి బయోగ్రాంతులకు బాధితులు గురైనారు,ఇంతలోనే కోర్టు ద్వారా ఆర్.ఎం.పి కొంతమంది బాధితులకు ఐటీ నోటీసులు పంపించారు. ఈ ఐటీ నోటీసులు అందుకున్న వారు లబోదిబోమంటూ దూకించసాగారు. ఈ సంఘటనపై ఎప్పుడు ఏం జరుగుతుందోనని గ్రామస్తులు వేచి చూస్తున్నారు.

## పెద్ద చెరువును కాపాడాలని గ్రామ రైతులు,మత్స్యకారులు అధికారులకు విన్నపం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎలగందుల గ్రామంలోని పెద్ద చెరువు ను కాపాడాలని గ్రామ రైతులు, మత్స్యకారులు పెద్ద ఎత్తున గతంలో అధికారులను వేడుకోవడం జరిగింది. పెద్ద చెరువు భూమి శిఖము కబ్జాలకు గురి అవుతున్నది. చెరువు లోకి గ్రానైట్ ఫ్యాక్టరీల డస్ట్,కెమికల్స్,చిప్స్,వేస్టు వివిధ వ్యర్థ పదార్థాలు చాలా వరకు చెరువులోకి కలిషితమవుతున్నాయి. దీనికి కారణం అధిక సంఖ్యలో గ్రానైట్ ఫ్యాక్టరీలు గ్రానైట్ క్వారీలు మాఫియా కారణాలవల్ల చెరువు డస్ట్ వల్ల చెరువు నిండిపోయే పరిస్థితి ఏర్పడనుంది రానున్న రోజుల్లో రైతుల వ్యవసాయ బావులోని నీరు ఎండిపోయే పరిస్థితి రైతులకు నష్టం, అలాగే మత్స్యకారులకు తీవ్ర నష్టం (చేపలు చనిపోయే )పరిస్థితి జరుగుతు ంది. కావున తక్షణమే అధికారులు తగిన న్యాయం చేయగలరని వేడుకు న్నారు. ఇట్టి విషయమై గతంలో ఇచ్చిన మాట ప్రకారం మైన్స్ AD పొల్యూషన్ బోర్డు నుండి ఉన్నత అధికారులు, జిల్లా ఫిషరీస్ AD, మండల రెవిన్యూ సర్వేయర్, ఇరిగేషన్ DE, మాజీ సర్పంచ్ నిమ్మల అంజయ్య, బైరెడ్డి వంశీ గ్రామస్తులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తుటి తిరుపతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జెసిపిలతో అక్రమంగా కుంటను కోత కోసిన రైతు

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని కొత్త గట్టు గ్రామ అయ్యోరుకుంట కట్టను జెసిపిలతో అక్రమంగా బుధవారం రాత్రికి రాత్రే కుంట కట్ట కోత కోసి పొలంగా మార్చిన రైతు సంఘటన ఇది? గ్రామంలో కుంట చెరువును తవ్వి ట్రాక్టర్ ద్వారా రామగిరి లింగయ్య మట్టిని అతని పొలంలో కుప్పలుగా పోసి పొలానికి వాడుకున్నాడు. ఇది ప్రభుత్వ భూమి అని తెలిసి కూడా అక్రమంగా రైతు రామగిరి లింగయ్య, మోసం చేస్తున్నారు. తన పొలానికి మట్టిని కుప్పలుగా పోసుకున్నాడు. ఈ సంఘటనపై గ్రామస్తులు పలు రకాలుగా అనుకుంటున్నారు. తక్షణమే వీరుపై అధికారులు విచారణ జరిపించాలని కోరారు. ట్రాక్టర్లను, జెసిపిలను, స్వాదినపరుచుకోవాలని వారు కోరారు.

## కాట్నపెల్లిలో గడప గడపకు బిజెపి ప్రచారం

**సూర్య, చొప్పదండి**



మండలం లోని కాట్నపల్లి గ్రామంలో బిజెపి సీనియర్ నాయకులు రామగిరి శ్రీనివాస్ న్యాయవాది ఆధ్వర్యంలో గడప గడపకు బిజెపి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా 162 పోలింగ్ బూత్ లో బిజెపి నాయకులు ఇంటి ఇంటికి వెల్లి మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. దేశ భవిష్యత్ కోసం బిజెపికి మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో గన్ను నర్సింహారెడ్డి, పెద్దిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, గుర్రాల రాజేశ్వర్ రెడ్డి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాలయం పునర్నిర్మాణానికి 25 వేలు విరాళం



**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలంలోని కోనేరుపల్లి శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ పునఃనిర్మాణం నిమిత్తం కీ.శే. కట్టెకోల రాజమ్మ - చంద్రయ్యల జ్ఞాపకార్థం వారి కుమారుడు - కోడలు కాట్నపెల్లి ఎంపిటీసి కట్టెకోల లక్ష్మణ్ - తార దంపతులు రూ 25000 విరాళం అందించారు. ఈ సందర్భంగా ఎంపిటీసి దంపతులు మాట్లాడుతూ పురాతన దేవాలయం పునరనిర్మాణంలో తాము భాగస్వాములు కావడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.కాగా శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ కమిటీ వారు మాట్లాడుతూ ఎంపిటీసి దంపతులకు ఎల్లవేళల శ్రీ వేణుగోపాల స్వామి వారి కృపా కటాక్షములు ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలతో నిరుపేదలకు లబ్ధి

## – బిజెపి నియోజకవర్గ ఇంచార్జి బోగ శ్రావణి

**సూర్య బీర్పూర్**



కేంద్ర ప్రభుత్వ పథకాలతో నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.బోగ శ్రావణి అన్నారు. శక్తి వందన్ అభ్యన్ కార్యక్రమంలో భాగంగా గురువారం బీర్పూర్ మండలంలోని నరసింహులపల్లి, బీర్పూర్, తుంగూరు గ్రామంలో స్థానిక మహిళలతో కలిసి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి, పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఉజ్వల గ్యాస్ కనెక్షన్, కిసాన్ సమ్మాన్ యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా అనేకమంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారన్నారు. స్ట్రీట్ వెల్డింగ్ లోన్స్ కానీ ముద్ర లోన్స్ వంటి లోన్స్ ద్వారా లబ్ధి పొందుతున్నారు, నిజామాబాద్ కి పసుపు బోర్డును తీసుకువచ్చి పసుపు రైతుల కష్టాలను తీర్చిన ఘనత మన ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ దే అన్నారు. రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల జడ్పీటిసి పాత పద్మ-రమేష్,బీర్పూర్ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, తాజా మాజీ సర్పంచ్ గర్శకుర్తి శిల్పా రమేష్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల మార్కండేయ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బసవరాజుల సంతోష్,బోరే నాగేష్, ఉయ్యాల స్వామి, ఆడెపు వెంకటేష్, ఆడెపు వినయ్, సుద్దాల రమేష్, మెరుగు గంగాధర్, పెడాల గంగన్న, ప్రతాప్, మల్లేశం, భూపతి నర్సింగ్, బాణావతి రవీందర్, జగన్ మండల పదాధి కారులు బూత్ అధ్యక్షులు స్థానిక నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామ చంద్రుడి పట్టాభిషేకం

**సూర్య మెట్‌పల్లి**



రాముల వారి కళ్యాణం అనంతరం జరిపే శ్రీరామ చంద్రుడి పట్టాభిషేక కార్యక్రమాన్ని పురోహితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురు వారం పట్టణంలోని కోదండ రామాలయంలో పురోహితులు రమా కాంత్ చారి వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీరాముడి పట్టాభిషేక మహో త్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు హాజరై వీక్షించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ చైర్మన్ మహాజన్ నర్సింహులు, ఎస్సారెస్పీ ఈఈ వెంకటే శ్వర్లు, శ్రీనివాస్ చారి, ఆర్మూర్ పోచయ్య, పర్మీ నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి

**సూర్య- కోరుట్ల**



పట్టణానికి చెందిన నిమ్మల సాయన్న, కాయితి భూమక్కలు గురువారం మృతి చెందగా వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పరామర్శించి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన వెంట కోరుట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కౌన్సిలర్ అన్వర్ ,బలిజ పద్మ రాజారెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణ, రియాజ్, బలిజ శివ ,హమీద్ తదితరులు ఉన్నారు.

## బిజెపి పార్టీ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని మహితాపూర్ బిజెపి గ్రామ శాఖ, గ్రామ యువమోర్చా కమిటీలను మండల అధ్యక్షులు అన్నవేని వేణు, యువ మోర్చా అధ్యక్షులు రాజనాల మధు కుమార్ గురువారం ప్రకటించారు. మైతాపూర్ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షునిగా మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, గ్రామ యువమోర్చా అధ్యక్షులుగా పడిగల హరీష్, ప్రధాన కార్యదర్శిగా నాగిరెడ్డి సంతోష్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా వేల్పుల మహేష్, కోశాధికారి గంగుల భూమేష్, కార్యదర్శులుగా కాలగిరి రాజారెడ్డి,భూపెల్లి పరమేష్,గౌరవ అధ్యక్షులుగా సద్ది మైపాల్ రెడ్డి,గౌరవ అధ్యక్షురాలిగా దుంపల లలిత,గౌరవ సలహాదారుగా క్యాసనూరి జగదీశ్వర్,కార్యవర్గ సభ్యులుగా పాలడుగు లింగారెడ్డి,కండ్లపెల్లి ఉదయ్,వట్టిమల ప్రశాంత్,ఆడేటి తిరుపతి, మిట్టపల్లి రాజేందర్,బోడుగం స్వామి,దొంగ జితేందర్,సాంబ గంగాధర్,44వ బూత్ అధ్యక్షులుగా ఏనుగందుల రాకేష్ ను నియమించడం జరిగింది. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ సీనియర్ నాయకులు దొంగలింగారెడ్డి,శివ నీతి రమ్య కిష్టయ్య,కొల్ల రవి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 24 లక్షల విలువగల మద్యం పట్టివేత

### – జిల్లా ఎక్సైజ్ అధికారి సత్యనారాయణ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లాలో ఎన్నికల్ కోడ్ అమలులో ఉన్నందున 18 మార్చి 2024 నుండి 17 ఏప్రిల్ 2024వరకు తనిఖీలు నిర్వహించి రూ. 24,80,945 విలువ గల మద్యాన్ని పట్టుకున్నామని జగిత్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 105 గుడుంబా నేరాలను గుర్తించి, ఇట్టి నేరాలకు పాల్పడ్డ 17 మందిని అరెస్ట్ చేశామన్నారు. వారి వద్ద 350 లీటర్ల గుడుంబాను స్వాదీనం చేసుకొని 21320 లీటర్ల బెల్లంపానకంను ద్వంసం చేశామని వివరించారు. 7 వాహనములను సీజ్ చేయడం జరిగిందని, 5 అనుమతి లేని మద్యం దుకాణములను గుర్తించి కేసులు నమోదు చేసి వారిని అరెస్ట్ చేశామన్నారు. 21.08 లీటర్ల లిక్కర్, 31.05 లీటర్ల బీరును సీజ్ చేశామని తెలిపారు. గుడుంబా తయారీ, సరఫరా, రవాణా, గంజాయి, అక్రమ మద్యం, అనధికార మద్యం దుకాణాల నిర్వహణ తదితర నేరాలను నియత్రించుటకు గాను ఎక్సైజ్ శాఖ లోని ఎన్ఫోర్స్మెంట్ టీం, జిల్లా టాస్క్ ఫోర్స్ స్టేషన్ సిబ్బంది రెవెన్యూ, పోలీసు శాఖ వారి సమన్వయంతో దాడులు చేస్తామన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా ఫిర్యాదుల కొరకు జిల్లా ఎక్సైజ్ కార్యాలయ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 8019108768 నకుఫోన్ చేసి తెలపాలని సూచించారు. జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ 8712658823, జగిత్యాల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ 8712658824, ధర్మపురి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ 8712658825, మెట్ పల్లి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ 8712658826 లకి కూడా ప్రజలు తమఫిర్యాదులు తెలుపవచ్చు అన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి వస్తువుల విరాళం

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో గురువారం మదర్ లవ్ చారిటబుల్ ట్రస్ట్ వారు కోరగానే ఒక పేదింటి ఆడబిడ్డ కు పోతుగంటి శ్రీనివాస్ మిత్రబృందం పెద్దమనసుతో బీరువా, పరుపులు, రెండు కుర్చీలు, డ్రెస్సింగ్ టేబులు వారి కుటుంబానికి అందచేయడం జరిగింది.పోతుగంటి శ్రీనివాస్ మిత్ర బృందానికి పెళ్లికూతురు వారి అమ్మ చాలా సంతోషం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## హనుమాన్ దీక్షాపరున్ని దూషించిన జియో మేనేజర్

### – జియో కార్యాలయం ఎదుట హనుమాన్ దీక్ష పరుల ఆందోళన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్డు వైపు గల జియో కార్యాలయం ఎదుట హనుమాన్ దీక్షా పరులు గురువారం ఆందోళన చేపట్టారు. జియో కార్యాలయంలో పనిచేస్తున్న ప్రవీణ్ అనే వ్యక్తి హనుమాన్ స్వామి మాల వేసుకున్నాడు. జియో ఆఫీస్ లోని మేనేజర్ హనుమాన్ దీక్షపరున్ని బూతులు తిడుతూ, తన బైక్ లాక్కొని, షు , యూనిఫాం వేసుకోవాలని ఉద్యోగం నుంచి తొలగించాడు. విషయం తెలిసిన హనుమాన్ దీక్షపరులు పెద్ద ఎత్తున కార్యాలయంకు చేరుకొని జియో సెంటర్ ఎదుట ఆందోళన చేపట్టారు. జగిత్యాల – కరీంనగర్ రహదారి పై ధర్నాకు దిగారు. ధీంతో ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. మేనేజర్ ను క్షమాపణ చెప్పాలని, సంస్థ మేనేజర్ ను ఉద్యోగం నుండి తీసివేయలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని హనుమాన్ దీక్షా పరులకు నచ్చుజప్పి ధర్నా విరమింపజేశారు

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

### - నిర్వాహకుడి తో సహా 14 మందిపై కేసు.. - తొమ్మిది మంది పరారీ..

**సూర్య మెట్‌పల్లి**



పేకాట శిబిరం పై దాడి నిర్వహించి నిర్వాహకుడి తో సహా 14 మంది పై కేసు నమోదు చేసి, ఎనిమిది వేల నగదు, ఐదు సెల్ ఫోన్ లు, 9 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఏఎస్ఆర్ తండాలో పేకాట శిబిరం నిర్వహిస్తు న్నారనే పక్క సమచారం తో దాడులు నిర్వహించగా.. నిర్వాహకుడు గుగులోతు గంగదాస్ తో పాటు ఏలేటి రాజేందర్, కాటిపెల్లి రమేష్ రెడ్డి, వెల్మ రాజు, సుదీర్, కోటగిరి సురేష్, కుంచపు రమేష్, దారంగుల కిషోర్, మనోహర్ రావు అనే తొమ్మిది మంది వ్యక్తులు పారిపోగా, సంత లింగ రెడ్డి, జగన్నాథ లక్ష్మణ్, కారిపెల్లి నర్సరెడ్డి, ఏలేటి గంగారెడ్డి, కర్రే నీలకంఠం ఐదుగురిని అదుపులోకి తీసుకుని 14 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఇంజనీరింగ్ ప్రవేశాలకై దరఖాస్తు చేసుకోవాలి

### - కళాశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజనీరింగ్( సివిల్ మెకానికల్ ) డిప్లొమా కోర్సులకై దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ యం రాంప్రసాద్ గురువారం తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు ఈ కోర్సులకు అర్హులని, ఈ నెల 22వ తేదీ లోపు డిప్లమా కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కోరుట్ల మరియు జగిత్యాల పట్టణాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆర్ఎంపీ వైద్యులు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన పలు వురు ఆర్ఎంపి వైద్యులు నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాయికల్ పట్టణానికి చెందిన ఆర్ఎంపి లు మహమ్మద్ అబ్దుల్ అస్లాం,వాసం గోవర్ధన్, బైరి సుఖేష్, సద్దుల సంతోష్, దాసరి విద్యాసాగర్, రాయికల్ పట్టణ ఒకటో వార్డ్ కి చెందిన చంద రాజేష్,పదో వార్డ్ కి చెందిన గట్టు నవీన్ కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి, కాంగ్రెస్ లోకి జీవ న్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేకల రమేష్,మండల నాయకులు మహిపాల్ రెడ్డి,దివాకర్ రెడ్డి,మున్ను,షాకీర్,గంగాధర్,నరేష్, నరసయ్య,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకి మౌంట్ కార్మెల్ విద్యార్థి

**సూర్య జగిత్యాల**



ఏప్రిల్ 27 నుండి 30 వరకు హర్యానా రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ యు/ 17బాస్కెట్ బాల్ పోటీలకి జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ లోని మౌంట్ కార్మెల్ హైస్కూల్ విద్యార్థి కొక్కు మణికంఠ తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు ఈ సందర్భంగా విద్యార్థిని గురువారం పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ జ్యోతిస్ మరియ,ఫాదర్ జోసెఫ్ రెడ్డి,సిస్టర్స్ జోస్మి , సీమ, సోఫీ,శృతి పి.ఇ.టీ లు మంగ, పులి విజ్ఞాన్, కందుకూరి సామంత్,హరీష్ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు .

# రాజకీయ పార్టీ నేతలు తహశీల్దార్లతో ఆర్డీవో సమావేశం

## - నేటి నుండి మొదలు కానున్న నామినేషన్‌ల ప్రక్రియ

**సూర్య మంథని**

మంథని ఆర్డీవో కార్యాలయంలో రాజకీయ పార్టీ నేతలు తహసిల్దార్లతో బుధవారం ఆర్డీవో హన ంమానాయక్ పార్లమెంట్ ఎన్నికల సమావే శాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ఎలక్షన్ కమీషన్ ఇండియా ద్వారా లోక్ సభ ఎన్నికలు, 2024 షెడ్యుల్ జారీ చేయడం జరిగిందని, షెడ్యుల్ క్రమము నేటి నుండి అనగా, తేది : 18.04.2024 నుండి 25.04.2024 వరకు రిటర్నింగ్ అధికారి, 02- పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటరి నియోజకవర్గము కలెక్టర్ కార్యాలయము, పెద్దపల్లి యందు నామినేషన్లు స్వీకరించ బడునని తెలిపారు .మరియు రాష్ట్రం అంతట తేది. 13.05.2024 నాడు లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్, తదుపరి తేది. 04.06.2024 నాడు కౌంటింగ్ నిర్వహించ బడుతుందని తెలిపారు. లోక్ సభ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహిం చడానికి, మంథని నియోజకవర్గం లో అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలను పర్యవేక్షిం చడానికి, జిల్లా ఎన్నికల అధికారి, పెద్దపల్లి ద్వారా, ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం లను, చెక్ పోస్టుల వద్ద 24 గంటలు పర్యవేక్షించే విధంగా స్టాటిక్ సర్వేలన్స్ టీం లను, వీడియో వీవింగ్ టీం, వీడియో



సర్వేలన్స్ టీం, ప్రతీ మండలానికి ఒక మాడల్ కోడ్ అఫ్ కండక్ట్ ఆఫీసర్ ను మరియు పోలింగ్ స్టేషన్ ల యొక్క పర్యవేక్షనకై 37 మంది సెక్టార్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అన్ని టీం లు వారి వారి విధులను నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి దృష్ట్యా, సభలు, సమా వేశాలు, ర్యాలీలకై రాజకీయ పార్టీలు ముందస్తుగా తమ ద్వారా అనుమతి తీసుకోవా లని, కనీసం రెండు రోజుల ముందుగానే ఆన్లైన్ ద్వారా సువిధా పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని కోరారు. ఎక్కడైనా ఎన్నికల నియమావళిని అధిగామం చినట్లు తమ దృష్టికి వస్తే, సి-విజిల్ ఆప్ ద్వారా ఆన్లైన్ లో మరియు కాల్ సెంటర్ నెంబర్ 1950 కి ఫోన్ ద్వారా పిర్యాదు చేయవచ్చని తెలిపారు. పిర్యాదు అందిన వెంటనే సదరు ఎఫ్.ఎస్.టి సిబ్బంది తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. లోక్ సభ ఎన్నికల నిర్వహణ లో బాగంగా, ప్రతీ తహసిల్దారు తమ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్ లను తనిఖీ చేస్తున్నారని మరియు ప్రతీ బి.ఎల్.ఓ. ద్వారా అర్హులైన 85 సంవత్సరాల వయసు పైబడిన ఓటర్లకు, పి.డబ్లు.డి. ఓటర్లకు ఫారం,12డి లను నిభందనల ప్రకారం అందజేయడం జరిగిందని, అర్హులైన ఓటర్లనుండి తహసిల్దార్లు ఫారం 12డిల ను తీసుకోనున్నట్లు తెలిపారు. తేది. 08.02 .2024 నాటికి తుది ఓటర్ల జాబితా క్రమము మంథనిలో నియోజకవర్గం మొత్తం ఓటర్లు 2,39,108 ఉండగా, ఇందులో మహిళలు 1,21,820, పురుషులు1,17,271, ట్రాన్స్ జెండర్స్ 17 మంది ఓటర్లు గా నమోదు అయి నట్లు తెలిపారు. అంతేకాకుండా, మంథని నియో జకవర్గం లోని అన్నిపోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్ ఏజెంట్లను ఒక్కొక్క బూత్ కు ఒక ఏజెంట్ ను పార్టీ నుండి నియమించాలని ఆయన ఆదేశిం చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, సి.పి.ఐ, బి.జే.పి., బి.ఎస్.పి., టి.డి.పి నాయకులు మరియు 10 మండలాలకు సంబంధించిన తాసిల్దార్లు, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**- ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షల నిర్వహణ**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంట ర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వ హించా లని అద నపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. ఏప్రి ల్ 25 నుంచి మే 2 వరకు జరిగే ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో ఓపెన్ 10వ తరగతి పరీక్షల నిర్వహణ కోసం 2 పరీక్ష కేంద్రాలు, ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం 3 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, 10వ తరగతి , ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, డిప్యూటీ తహాసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా తనిఖీలు నిర్వహించాలని, ప్రశ్నాపత్రాల తరలింపు, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్షల సమయంలో విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, పెద్దపల్లి మునిసిపల్ కమిషనర్ వెంకటేష్, పోలీస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ్వాది పార్టీకి మారం తిరుపతి యాదవ్ రాజీనామా

**సూర్య-పెద్దపల్లి టౌన్**



జిల్లా కేంద్రంలో వారి నివాసంలో పెద్దపల్లి నియో జకవర్గానికి సంబంధించిన సుల్తానాబాద్ మండల అధ్య క్షులు సదానందం యా దవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జూలపల్లి మండల అధ్యక్షుడు మారం వెంకటరమణ యాదవ్, ఎలిగేడు మండల అధ్యక్షులు తంగేళ్ల శ్రీనివాస్ యాదవ్, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు తాత రాజు యాదవ్, ఓదెల మండల అధ్యక్షులు ఐలయ్య యాదవ్ గార్లతో కలిసి పత్రికా ముఖంగా సమాజ్ వాది పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. వారి వ్యక్తిగత కారణాలతో పార్టీ సిద్ధాంతాలకు, ఎజెండా అంశాలకు పనిచేయలేకపోతున్నానని సమాజ్వాది పార్టీ నా కుటుంబమని నా కుటుంబం నుంచి నేను వెళ్ళిపోతున్నందుకు చాలా బాధగా ఉందని తెలియపరుస్తూ సమాజ్వాది పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ మా రాజీనామాలను ఆమోదించాలని కోరుతూ రాజీనామాలు సంయుక్తంగా చేశారు.

# జిల్లా పంచాయతీ అధికారి తనిఖీ

**సూర్య ఓదెల**

జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్ గురువారం రోజు ఓదెల మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీడీవో , ఎంపీవో ,ఏ ఈ ఈ మిషన్ భగీరథ కార్యాలయ సిబ్బంది తో సమావేశం నిర్వహించి పలు సమస్యల గురించి చర్చించారు. వేసవికాలం ఎండలు ఎక్కువగా ఉండడంతో వచ్చే మే నెలలో ఇంకా ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, గ్రామపంచాయతీ లో ఎక్కడ కూడా త్రాగు నీటి సమస్య రాకుండా చూడాలని సమస్యాత్మక ప్రాంతాలలో నీటి సరఫరాకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో నీటి సమస్యలు తదితర సమస్యల గురించి దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ప్రభుత్వంలో ఉన్న ప్రతి శాఖ ప్రజల కోసం పనిచేస్తుందని నా శాఖకు సంబంధించిన పని కాదు అని ఏ ఒక్క మండల స్థాయి అధికారి అనుకోవద్దని అందరి కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ప్రతి స్కూల్లో తిరిగి సమస్యలు గుర్తించి ఎస్టిమేషన్ తీసుకొని త్వరగా పంపాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీడీవో, జి శ్రీధర్ కార్యాలయ పర్యవేక్షకులు, స్రవంతి ఏ ఈ ఈ మిషన్ భగీరథ, కే భాస్కర్ మండల పంచాయతీ అధికారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గేదె దూడపై పిచ్చికుక్కదాడి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో వత్తి శ్రీనివాస్ రెడ్డికి చెందిన దూడపై గురువారం పిచ్చికుక్క దాడి చేసి గాయప రిచింది. దాడిలో గాయాలపాలైన దూడకు స్థానిక పశు వైద్యులు చికిత్స అందించారు. గత ఏడాది వేసవిలో సైతం పత్తి శ్రీనివాస్ రెడ్డికి చెందిన గేదెలను, దూడలను పిచ్చికుక్క దాడి చేయడంతో మృత్యువాతపడిన విషయం తెలిసిందే. గ్రామంలో వేసవికాలంలో తరచూ కుక్కలకు ఎర్రిలేచి మనుషులపై, పశువులపై దాడిచేస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక గ్రామ పంచాయితీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మంథని మున్సిపల్ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన కు కృషి చేస్తాం

**మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమాదేవి సురేష్ రెడ్డి**

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ వార్డు సందర్శనలో భాగంగా మున్సి పల్ పరిధిలోని గంగాపురి లో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమాదేవి సురేష్ రెడ్డి పర్యటిం చారు. గంగాపూరిలోని పలు కాలనీలలో తిరుగుతూ స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ కాలనీలో రోడ్లు ఉన్నప్పటికి డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా చెడిపోయిందని దీనివల్ల మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచి దుర్వాసన వస్తున్నాయని, దీనివల్ల దోమలు పెరిగి ఆసుపత్రి పాలైతున్నామని అలాగే బోర్లు వున్న కూడా సరిగా పనిచేయడం లేదని స్థానిక ప్రజలు తెలిపారు. స్పందించిన మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తమకున్న సమయం తక్కువ అయినప్పటికీ పూర్తి స్థాయిలో సమస్యల నిర్మూలన కృషి చేస్తానని కొత్త డ్రైనేజీ ల నిర్మాణానికి మరియు బోర్ల కు మోటార్ల ను బిగించి ట్యాంకుల ద్వారా నల్లాలు ఏర్పాటుచేసి నీటి కొరత లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కుర్ర లింగయ్య ,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, పిల్లల సంరక్షణ పై అవగాహన కలిగి ఉండాలి

**సూర్య, సెంటినరీ కాలనీ:**



మహిళలు, పిల్లల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలపై మహిళా సంఘాల సభ్యులు, వివో లు అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అన్నారు. కల్వచర్ల గ్రామంలోని మహిళా సంఘాల వి.వొ సమావేశంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న పాల్గొని బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను,మహిళ హక్కులను వివరిస్తూ, అలాగే మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.వొ. ఎ.కనకలక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మోత్కుపల్లి దీక్షకు మాదిగ శక్తి మద్దతు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



కాంగ్రెస్ పార్టీ రెండు పార్లమెంటు స్థానాలను మాదిగలకు కేటాయిం చాలని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సిం హులు చేస్తున్న ఒక్కరోజు దీక్ష కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ను ఇస్తూ పూల మాల వేసి దీక్షను మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సుందర్ మాదిగ ప్రారంభించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 80 లక్షల జనాభా కలిగిన మాదిగ జాతికి తీవ్ర అన్యాయం చేస్తూ మూడు పార్లమెంటు స్థానాలలో ఒక్క పార్లమెంట్ స్థానాన్ని కూడా కేటాయించకపోవడం చాలా దురదృష్టకరమని ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి తప్పును సరిదిద్దుకుని మాదిగలకు రెండు పార్లమెంట్ స్థానాలను మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# కరీంనగర్ గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేద్దాం

**- గెలుపు కోసం నాయకులు,కార్యకర్తలు కలిసికట్టుగా కష్టపడి పనిచేయాలి**

**- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ - డిసిసి అధ్యక్షులు, ఎంఎల్ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేలా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినీ భారీ మెజారిటీతో గెలిపించేలా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కష్టపడి పని చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేయడం జరిగింది.గురువారం మానకొండూర్ నియోజకవర్గం అల్గునూర్ AMR ఉన్నతి కన్వెన్షన్ లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మానకొండూర్ నియోజకవర్గ కార్యకర్తల సన్నాహాక సమావేశం మానకొండూర్ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ మానకొండూరు లో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి కృషి చేసిన కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు.. మీ అందరి సహకారంతో కవ్వంపల్లి 30 వేల మెజారిటీ తో గెలిపించారు అని అన్నారు. మన నియోజకవర్గానికి మన ఎంపి ఏం చేశారు బీజేపీ ఏం చేశారు ఆలోచించాలి మన ఎంపి కనీసం గ్రామాల్లోకి కూడా రాలేదు బీజేపీ ఈ రాష్ట్రానికి ,ఈ జిల్లాకి ,ఈ నియోజకవర్గానికి ఏం చేసిందని చర్చ చేయండి. ఈ జిల్లా కానీ వ్యక్తి వినోద్ కుమార్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నావు .పార్లమెంట్ లో నువ్వేం మాట్లాడవు..నేనేం మాట్లాడనో చర్చ చేద్దాం రా అని అన్నారు.మేము 5 సంవత్సరాల్లో ఏం చేశామో ధైర్యంగా చెప్పుకునే హక్కు ఉంది. మొన్న కూడా అధికారంలోకి రాగానే ఆర్టీసి లో మహిళకు బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తున్నాం.500 కి గ్యాస్ అందిస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తాం.. వరి కి మద్దతు ఇస్తాం నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని మాట్లాడుతున్నార 60 వేల కొట్ల అప్పు ఉన్న తెలంగాణ నీ 7 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా చేర్చారనీ అన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇచ్చిన ప్రోత్సాహం నన్ను గెలిపించారు. నేను ఇక్కడ ఉన్నానంటే మీరే కారణం ..దారిలో ఓయసిస్ లాగ తిరుగుతుంటే దశ దిశ చూపెట్టినందుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్న అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,కరీంనగర్, హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలు పురుమల్ల శ్రీనివాస్, వోడితల ప్రణవ్, పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు వెలిచాల రాజేందర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





## మందకృష్ణ మాటలు నమ్మకండి

**- మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్**

**సూర్య, హుజురాబాద్**



ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మందకృష్ణ మాదిగ బిజెపికి తాకట్టు పెట్టాడని, ఆయన మాటలు దళితులు నమ్మరాదని మానకొండూరు మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాటలు పరిగణలోకి తీసుకోరాదని, ఆయన బిజెపితో కుమ్ముక్కు అయి ఎన్నికల్లో మతతత్వ పార్టీ అయినా బిజెపికి ఓట్లు వేయమని అడుగుతున్నారని అన్నారు. ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు లాభం చేకూర్చిన పార్టీ అని ఆయన అన్నారు. స్వాతంత్రం వచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ పాలనలోనే దళితులు లబ్ధి పొందారని ఆయన అన్నారు. కేవలం తన స్వార్థం కోసం మందకృష్ణ బిజెపికి ఓట్లు వేయబడడం ఏమిటది అన్నారు.

## సుందరం ఫౌండేషన్ ఫౌండర్ సంస్థ ద్వారా పేద కుటుంబానికి సాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలం గ్రామపంచాయతీ పరిధిలోని శుభాష్ నగర్ కి చెందిన దాదాపు 40సంవత్సరాల వయసు కల బొంగోని వెంకటేష్ అనారోగ్యంతో ఇటీవల మరణించిన విషయం తెలిసిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా 25కేజీల బియ్యం వారి కుటుంబానికి అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, కన్నూరి నగేష్, గెల్లు లింగయ్య, కామ సంతోష్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల పాఠశాలకు కొత్త టేబుల్స్

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలకు180 కొత్త టేబుల్స్ గురువారం వచ్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వడ్నాల మాధవి తెలిపారు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులకు కొత్త టేబుల్స్ అమర్చినట్లు ఆమె వెల్లడించారు.

## అంగన్వాడి కేంద్రాలలో స్కూల్ డే కార్యక్రమం

**సూర్య గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి సెక్టార్ లోని రంగధాముని పల్లి, కోస్న పల్లి అంగన్వాడీ కేంద్రాలలో సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో స్కూల్ డే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటల ద్వారా విద్య నేర్పించడం జరుగుతుందని మంచి అలవాట్లు సంభాషణ కథలు పాటలు అక్షర పరిచయం అంకెలపరిచయం వర్క్ బుక్స్ సంస్కృతిక కార్యక్రమాలు మొదలైన కార్యక్రమాలు తల్లుల సమక్షంలో పిల్లలతో చేపించారు. తల్లులకు బాల్యారంబదశ ప్రాముఖ్యత పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా భాషాభివృద్ధి సాంఘిక అభివృద్ధి మానసిక అభివృద్ధి చిన్న కండరాల అభివృద్ధి పెద్ద కండరాల అభివృద్ధి జరుగుతుందని తల్లులకు అవగాహన కలిగించి పిల్లల నైపుణ్యాలను బట్టి పిల్లలను ఎస్ ఎస్ చేసి వారికి అసెస్మెంట్ కార్డ్స్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మమత అంగన్వాడీ టీచర్స్ రమాదేవి రాజేశ్వరి ఆశా వర్కర్ రమ తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెరుగుదలకు కృషిచేయాలి.

**- జిల్లా విద్యాశాఖాధికారి జగన్మోహన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**



ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెరుగుదల కు కృషి చేయాలని జగిత్యాల జిల్లా విద్యా శాఖాధికారి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నమోదు పెరుగుదల కోసం జెడ్పి హెచ్ ఎస్, ప్రాథమిక పాఠశాల వెల్గొండ వారు ముద్రించిన గోడ పత్రిక, చేతి పత్రిక లను జిల్లా కేంద్రంలోని డి ఈ వో కార్యాలయంలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదుకు ప్రధానోపాధ్యాయు లందరు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. ఈ దిశగా ముందడు వేసిన వెల్గొండ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను జిల్లావిద్యాశాఖధికారి అభినందనందించారు. ఉపాధ్యాయులందరు సమిష్టిగా కృషి చేసి విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రయత్నిస్తే మన ప్రభుత్వ పాఠశాల లో నమోదు గణనీయంగా పెరుగుతుందని, అలాంటి వారికి జిల్లా విద్యాశాఖ పక్షాన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పి ఆర్ టి యు జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమర్నాధరెడ్డి, ఆనంద రావు లు, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, దశరథ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్ ను సన్మానించిన తెలంగాణ సంచార ముస్లిం తెగల సంఘం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్‌గా నియమితులు అయిన జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్ ని తెలంగాణ సంచార ముస్లిం తెగల సంఘం మర్యాదపూర్వకంగా కలసి సన్మానించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ముస్లిం డిక్లరేషన్ లో సంచార ముస్లింలకు ఇచ్చిన హామీల అమలుకు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకుని వెళ్లాలని బీసీ ఈ ముస్లింలకు ఇచ్చిన హామీలు నిరుద్యోగ యువతకు చేయూత కోసం ఏటా 1000 కోట్లు,ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు ప్రత్యేక నిధులు, బీసీ కుల గణన చేసి రిజర్వేషన్ ల పెంపు, పలు హామీలను అమలు చెయ్యాలని పార్టీ అధిష్టానం ద్రుష్టికి తీసుకుని వెళ్లలాని కోరడమైనది. తాజుద్దీన్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానంతో మైనారిటీ లకు ఇచ్చిన హామీలను అధిష్టానం ద్రుష్టికి తీసుకుని వెళ్లి త్వరగా అమలు అయ్యేలా చూస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ షబ్బీర్, రాష్ట్ర కోశాధికారి ఎండీ షాదుల్లా ,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎండీ దావుద్,సెక్రెటరీ ఎండీ రియాజ్ జాయిన్ సెక్రటరీ ఉమర్,సభ్యులు సమాద్, మేడ్చల్ జాయింట్ సెక్రటరీ ఎండీ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ లు నిర్వహించాలి

**- రవాణా మంత్రికి ఒలింపిక్ సంఘం విజ్ఞప్తి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్‌లో ప్రతి యేటా నిర్వహించే ఉచిత వేసవి క్రీడా శిక్షణ కార్యక్రమాలను ఈ వేసవిలో నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి, అంతర్జాతీయ యోగా స్వర్ణ పతక విజేత నాగిరెడ్డి సిద్ధారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం మంత్రి నివాసంలో వేసవి క్రీడా శిక్షణ కార్యక్రమాల నిర్వహణపై వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్ కార్పొరేషన్లు మాత్రమే సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించేవి. 2017లో నాటి కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ కె.శశాంక ప్రత్యేక చొరవ తీసుకొని నగరంలోని చిన్నారులను క్రీడల పట్ల ఆకర్షితులను చేయాలనే ఉద్దేశంతో జిల్లాలోని క్రీడా సంఘాలు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీల సమన్వయంతో విజయవంత నిర్వహణకు శ్రీకారం చుట్టారు. తత్ఫలితంగా చిన్నారులు తల్లిదండ్రుల నుండి అనూహ్య స్పందన లభించింది. కోవిడ్ సమయంలో మినహా ప్రతి యేటా ఈ క్యాంపులు నిర్వహించడం జరిగింది. గత ఏడాది 3600 మంది ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేసవికాలం వచ్చిందంటే చాలు చిన్నారులు క్రీడా శిక్షణలో భాగస్వాములు అయ్యేందుకు ఎదురు చూస్తున్నారని మంత్రికి సిద్ధారెడ్డి వివరించారు. ఈ వేసవిలో తప్పనిసరిగా సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించడంతోపాటు గత ఏడాది శిక్షణనిచ్చిన కోచ్ ల గౌరవ వేతనాన్ని సైతం అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రిని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో సంప్రదించి నగరంలో క్రీడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు.

## నిజామాబాద్ గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**- నిజామాబాద్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**



నిజామాబాద్ గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని నిజామాబాద్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జగిత్యాల నియోజవర్గం లోని యువకులతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బీర్పూర్, రాయికల్, జగిత్యాల ఫిల్టర్ బెడ్ పునర్నిర్మాణం కోసం రు.15 కోట్లు నిధులు కేటాయించాం, ఊరూరా రోడ్లు వేసిన, ఆరు నెలల్లో యావ ర్ రోడ్డు విస్తరిస్తా అని అన్నారు. యువకులు కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తే అరవింద్ కు డిపాజిట్ కూడా రాదనీ జోస్యం చెప్పారు. నిజామాబాద్ పార్లమెంట్ స్థానం గెలిస్తే దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని వివరించారు. అరవింద్ పై గెలిచి, కాంగ్రెస్ పరువు నిలబెట్టబోయేది జీవన్ రెడ్డి అని స్పష్టం చేశారు.తెలంగాణ ఉద్యమంలో సైతం కెసిఆర్ కు వ్యతిరేకంగా కరీంనగర్ పార్లమెంట్ కు పోటీ చేశానని గుర్తు చేశారు. నిజామాబాద్ గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, యువత ఆ దిశగా కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.



సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 19 ఏప్రిల్ 2024 7


# ఆపన్నహస్తం కోసం ఎదిరి చూస్తున్న దురిశేటి నిరుపేద కుటుంబం

- బతుకు భారంగా...! ఇంటికి దూరంగా 11 ఏళ్ళు...!! - దుబాయిలో ఇటీవల మృతి చెందిన వేములవాడ వాసి దురిశేటి కొండయ్య

- తమ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,దాతలు, ట్రస్ట్ నిర్వాహకులు అదుకోవాలని సదరు నిరుపేద కుటుంబ సభ్యుల విజ్ఞప్తి

**సూర్య,వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని బాల్ నగర్ కు చెందిన దురిశేటి కొండయ్య (64) గత 19 ఏళ్లుగా ఉపాధి నిమిత్తం దుబాయి దేశానికి సాధారణ ఒక కార్మికునిగా ఆ దేశానికి చెందిన "అల్ ఇతిహాద్ ఎయిర్ డక్ట్స్ పైప్స్ ఫ్యాబ్ ఎల్ ఎల్ సి"అనే కంపెనీ లో విధులు నిర్వహిస్తూ ఇటీవల దుబాయి లో గుండెపోటు రావడంతో అక్కడి స్థానిక ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఆసుపత్రిలో వైద్య ఖర్చులు దాదాపు రూ.35 లక్షలు కాగా ఆయన విధులు నిర్వహిస్తున్న సదరు కంపెనీ యాజమాన్యం చిల్లిగవ్వ కూడా చెల్లించలేదని, ఈ నేపథ్యంలో అక్కడున్న ప్రవాస భారతీయుల గల్ఫ్ జె ఏ సి, తదితర ప్రవాస భారతీయుల సంక్షేమ సంఘాల ప్రతినిధుల సహకారంతో వైద్య ఖర్చులు సదరు ఆసుపత్రి యాజమాన్యానికి చెల్లించి మృతదేహాన్ని వేములవాడ పట్టణానికి తరలించే ప్రయత్నం లో ఉన్నట్లు మృతిని సహచరులు,మిత్రబృందం తో సమాచారం అందిందని మృతుని భార్య పుష్పలత (53) తెలిపారు. మృతునికి ముగ్గురు ఆడ పిల్లల సంతానం నాగిని(31), నవీన(30), మౌనిక(27) కాగా వారిలో ఇద్దరు వివాహితులు కాగా మౌనిక(27) తల్లి పుష్పలతతో ఇంట్లోనే ఉంటో ంది. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సదరు మృతుడు 19 ఏళ్లుగా దుబాయి లో సాధారణ కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నారని,గడచిన 8 ఏళ్లలో 2 సార్లు మాత్రమే దుబాయి నుండి తమ ఇంటికి వచ్చారని, గత 11 ఏళ్లుగా ఆయన ఇంటికి రాలేదని, ఆయన రాకకోసం కుటుంబ సభ్యులం అందరం నిరీక్షిస్తున్నామని,నిరీక్షిస్తున్న సమయం లో ఇటీవలే ఆయన గుండెపోటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారని దుర్వార్త తెలిసిందని కన్నీరుమున్నీర య్యారు. రెక్కాడితే గానీ డొక్కాడని నేపథ్యం కలిగిన మృతుడు కొండయ్య కేవలం ఒక సాధారణ కార్మికునిగా భారత కరెన్సీలో రూ.10 వేలు నుండి



మొదలుకొని గడిచిన 19 ఏళ్ల కాలంలో కేవలం రూ.20 వేలు కు మాత్రమే తన వేతనం పరిమిత మయ్యిందన్నారు. ఈ నేపథ్యంలో మృతు ని కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఆదుకునేందుకు కృషి చేయాలని,దాతల కానీ, వివిధ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కానీ మానవతా దృక్పథంతో తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని,దాతలు 7286042346 నెంబర్ కు గూగుల్ పే ద్వారా ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## నృత్య అధ్యాపకులకు ఆహ్వానం

**సూర్య వేములవాడ టౌన్**



ఈనెల 29న ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భ మున రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నృత్య అధ్యాపకు లకు ఆత్మీయ సత్కారం కార్యక్రమములు ఏర్పాటు చేయనైనది. వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య ప్రధాన కార్యాలయం బద్దిపోచమ్మ వీధి వేములవాడ నందు తేదీ:- 28-4-2024 ఆదివారం మధ్యాహ్నం 2:00 గంటలకు ఆత్మీయ సత్కారం ఏర్పాటు చేయనైనది అని అన్నారు. జిల్లాలోని నృత్య అధ్యాపకులు తేదీ:-25-4-2024 సాయంత్రం వరకు మీ యొక్క పూర్తి వివరాలతో పాటు ప్రెస్ కటింగ్ లను ఒక పాస్పోర్టు సైజు ఫోటోతో జత చేసి వాట్సాప్ ద్వారా లేక నేరుగా ప్రధాన కార్యాలయం వేములవాడ నందు అందజేయగలరని ప్రతి మండలం నుండి ఎంపిక చేయబడునని మిగతా వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించాలని కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు కళాతపస్వి యెల్ల పోశెట్టి 9290093676, సమాఖ్య గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు 900691494,సమాఖ్య అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్ 7382851822, లను సంప్రదించాలని కోరారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



మే 1న జరిగే మేడే వేడుకలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు తెలిపారు.మే డే వేడుకలకు సంబంధించిన గోడ పత్రుల్ని ఈరోజు ఆవిష్కరించారు.సిరిసిల్ల సుభాష్ నగర్ లో గల కార్మిక భవనంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే మేడే వేడుకలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు,సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తు ందని, కార్మికులకు న్యాయంగా రావాల్సిన 40 చట్టాలను క్రోడీకరించి నాలుగు కోర్లుగా విభజించారని దీని ద్వారా కార్మికులు సమ్మె చేసే హక్కును కూడా కోల్పోతారని పేర్కొన్నారు.కార్మికుల హక్కులను కళ రాస్తున్న కేంద్ర బిజెపి సర్కార్ ను రానున్న ఎన్నికల్లో గద్దెదించాలని వారు పిలుపునిచ్చారు. అసంఘటిత రంగ కార్మికులు అన్ని వర్గాల ప్రజలు మేడే వేడుకలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జు వేణు,ఉపాధ్యక్షుడు పంతం రవి,నాయకులు మీసం లక్ష్మణ్,అంగూర్ రంజిత్, సోమ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల అధికారులపై చర్యలు తీసుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్కు కారకులైన అధికారు లపై చర్య తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు.ఈ రోజు భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 12న జిబ్లిక్ పల్లి గ్రామంలోని గురుకుల పాఠశాలలో ప్రశాంత్ అనే విద్యార్థి ఫుడ్ పాయిజన్ తో తీవ్ర అస్వస్థతకు గురై ఐదు రోజులుగా మృత్యువుతో పోరాడి మంగళవారం రోజున తుది శ్వాస విడిచారని అన్నారు.ప్రశాంత్ తో పాటు మరో 24 మంది అస్వస్థతకు గురయ్యారని, చనిపోయిన విద్యార్థులకి 10 లక్షలు ప్రభుత్వ తరపున పరిహారం చెల్లించాలని,మిగతా విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు కొడం వెంకటేష్, బైరగోని హర్శిత్,కొడం నరేష్,వసిం అక్రం,సమీ,సుదీప్,వంశి తదితరులు పాల్గొన్నారు.

## వస్త్ర పరిశ్రమ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 22న దీక్ష

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యలను పరిష్కరించాలని ఏప్రిల్ - 22 సోమవారం రోజున జేఏసీ ఆధ్వర్యంలో దీక్ష చేపడు తున్నట్లు నిర్ణయించారు. గురువారం రోజున సిరిసిల్లలోని చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక జేఏసీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యలపై జేఏసీ చేసిన పోరాట ఫలితంగా గత 10 రోజుల క్రితం మంత్రి పొన్నం ప్రభాకర్ జేఏసీ నాయకులతో సమావేశమై సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని,వారం రోజుల వరకు పెండింగ్ బిల్లులు,సబ్సిడీ డబ్బులను, ఉపాధి కల్పిస్తామని హామీ ఇవ్వడం వలన జెఎసి పోరాటాన్ని తాత్కాలికంగా విరమణ చేసి పనులు ప్రారంభి స్తామని ప్రకటించడం జరిగిందని అన్నారు. ఇప్పటికీ పది రోజులు గడిచినా మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఈరోజు వరకు ఏ ఒక్క సమస్య పరిష్కారం కాకపోవడంతో జేఏసీ లోని అన్ని సంఘాల నాయకులు మళ్లీ పోరాటాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు.ఈ మేరకు ఏప్రిల్ 22 సోమవారం రోజున పెద్ద ఎత్తున దీక్ష కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించి ప్రకటించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు పంతం రవి,మండల సత్యం,తాటిపాముల దామోదర్, మంచే శ్రీనివాస్,గోలి వెంకటరమణ, యేల్దండి శంకర్, కోడం రమణ,సిరిమల్ల సత్యం,అశోక్, మండల రాజు,పిస్క మధు,వెల్దండి దేవదాస్,మోర రాజు,బండారి అశోక్, శ్రీరామ్ సత్యం,ఏనుగుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏనుగు మనోహర్ రెడ్డి

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన "మ్యాకల" వారి వివాహ వేడు కలో గురువారం బీఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఏనుగు మనోహర్ రెడ్డి వెంట మాజీ ఉప సర్పంచ్ సతీష్ రెడ్డి, రాజయ్య,ప్రశాంత్,రాజు, గోపాల్, తదితరులు ఉన్నారు.

## నరసింగపూర్ లో ఫోక్ సాంగ్ షూటింగ్

**సూర్య బోయినపల్లి**



బోయినీపల్లి మండలంలోని నర్సిం గా పూర్ గ్రామంలో యూట్యూబ్ యాక్టర్ జాను లిరి అధ్వర్యంలో జానపదగీతంపై చిత్రీకరణ చేశా రు. ఈ సందర్భ ంగా డైరెక్టర్ జాను లిరీ మాట్లాడుతూ జానులిరి మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్లో ఈ చిత్రీకరణ జరిగిందనీ తెలిపారు. కుటుంబం లో ఎన్ని గొడవలు వచ్చిన కలిసివుండాలనే కాన్సెప్ట్ ఉదేశం తో చిత్రీకరించమన్నారు. గ్రామాల లోని యువతి యువకులు, ప్రజలు జానపదాలు అదరించాలన్నారు. ప్రజలు తమ ఛానల్ లోని పాటలు ఆదరిస్తే మరిన్ని వీడియోలు చేస్తామన్నారు.తను సమాజానికి ఉపయోగపడే పాటలు తిస్తున్నమన్నారు. ఈ చిత్రీకరణలో నటీనటులు గా కార్తీక్ రెడ్డి, జబర్దస్త్ జీవన్, కత్తెరపాక శ్రీనివాస్, సీమ, కాజా పాషా,సారిక, కెమెరా మ్యాన్స్ కొడం అజేయ్, హరీష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వృద్ధులకు చద్దర్ల పంపిణీ

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**సూర్య వేములవాడ టౌన్**



రాజన్న అలయంవద్ద యాచక వృత్తి చేసుకునే నిరుపేద వృద్ధులకు దాతల సహకారంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలికాలంలో ఒక్కొక్క రికి రెండు చద్దర్లు పంపిణీ చేయడం జరిగింది. ఆచద్దర్లు ఎవరో ఎత్తుకొని పోవడంతో ప్రతీరోజు అన్నదాన సమయంలో సారు మా చద్దర్లు ఎవరో దొంగలు ఎత్తుకుని వెళ్లారు. దయుంచి చద్దర్లు ఇవ్వండి అని కోరడంతో గురువారం రోజున రాజన్న ఆలయ పార్కింగ్ స్థలంలో పేద వృద్ధులకు చద్దర్లు పంపిణీ చేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, ప్రతాప నటరాజు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్, నక్క వేణు, పసూల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## వరిగడ్డి వితరణ చేసేవారు నాంపల్లి గోశాలకు తీసుకురావాలి

**- రాజన్నాలయ ఈఓ : కృష్ణప్రసాద్**

**సూర్య, వేములవాడ**



రాజన్నసిరిసిల్ల జిల్లా,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానం అధ్వర్యంలో నిర్వహించబడుతున్న గోశాలలకు పశుదాన నిమిత్తం వరిగడ్డి దాతలు,రైతులు ఇకనుండి నాంపల్లి గుట్టకింద గల 3 వ గోశాలకు మాత్రమే వరిగడ్డి ని తీసుకురావాలని రాజన్నాలయ కార్యనిర్వహణాధికారి డి. కృష్ణప్రసాద్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. గురువారం వెంకటాపురం గ్రామానికి చెందిన రవీందర్ రెడ్డి గోశాలలోని గోవులకు పశుదాన నిమిత్తం 1700 కిలోల వరిగడ్డి ని వితరణ చేయడం జరిగిందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ.బి. శ్రీనివాస్, పర్యవేక్షకులు జి. నరసింహామూర్తి,సీనియర్ అసిస్టెంట్ వి. శ్యాం, రికార్డు అసిస్టెంట్ పి. అంజయ్య పాల్గొన్నారు.

# ప్రచారంలో పార్టీల అనిశ్చితి...

## - ఓటమి నిరాశలో బీఆర్ఎస్ - చేసిన పని చెప్పుకోలేని బిజెపి - అభ్యర్థి ప్రకటనపై సందిగ్ధతలో కాంగ్రెస్

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

గత పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే అన్ని పార్టీలు పార్లమెంటు ఎన్నికలకు నెల రోజుల ముందే ప్రచార హడావిడి కనిపించగా ప్రస్తుతం అటువంటి వాతావరణమేది కనబడకపోవడంతో కార్యకర్తలు అయోమయానికి లోనవుతున్నారు. గత పార్లమెంటు ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు చేస్తూ దూసుకెళ్తున్న తరుణంలో వచ్చిన గత ఎన్నికల్లో బోయినపల్లి వినోద్ కుమార్ పక్షాన భారీ వేదికలు ఏర్పాటుచేసి ప్రచారం అట్టహాసంగా నిర్వహించారు. అదే సమయంలో సీఎం కేసీఆర్ ఓ పబ్లిక్ మీటింగ్లో అన్ని పార్టీల్లో హిందువులు ఉంటారని కొందరు హిందూ మతం పేరిట ఓట్లడుగుతున్నారంటూ వారిని హిందువుగాల్లు బొందుగాల్లు అనే మాటను సోషల్ మీడియాలో వైరల్ చేసి లబ్ది పొందేలా ప్రచారాన్ని ముమ్మారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే ముందు కాంగ్రెస్ పార్టీ హయంలో అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి ఆశీర్వాదంతో ఎదిగిన పొన్నం ప్రభాకర్ తాను చేసిన పనులు చెప్పుకుంటూ తమ వర్గం, పార్టీ



కార్యకర్తల ప్రచారంతో గట్టెక్కే ప్రయత్నంలో ప్రచారం చేశారు. అయినప్పటికీ పోటీ గత ఎన్నికల్లో బీఆర్ఎస్ వర్సెస్ బిజెపిగా మొదలై చివరకు పార్లమెంట్ అభ్యర్థిగా బండి సంజయ్ గెలుపొందారు. ఈ ఎన్నికల్లో సైతం అదే ఊపు ఉంటుందని మొదట్లో అందరూ భావించినప్పటికీ మూడు పార్టీలకు ముచ్చెమటలు పట్టేలా పోటి నిలవనుంది. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ కు పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవడం సవాలుగా మారింది. కానీ అధికార పార్టీ 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేయలేని పరిస్థితిలో ప్రజల్లో కొంత వ్యతిరేకత మొదలు కావడం ఒక ఎత్తయితే రెండు పార్టీల అభ్యర్థులను ముందే ప్రకటించినప్పటికీ అధికార పార్టీ అభ్యర్థి ప్రకటనపై ఆలస్యం చేయడంతో ఆ పార్టీ క్యాడర్ కొంత నిరాశతో ఉండి ప్రచారం కూడా మొదలు పెట్టలేని పరిస్థితి కనిపిస్తుంది. అలాగే గత ఎన్నికల్లో హెూరాహెూరీ సమావేశాలు ఏర్పాటుచేసి ప్రచార జోరును చూపించిన బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కొంత డీలాపడగ అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టేందుకు, కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శలు చేస్తూ నిర్వహించాల్సిన ప్రచారం ఇంకా మొదలుపెట్టలేదు. గతంలో యూత్ క్రేజ్ తో హిందూ మత ప్రచారంతో ప్రచారం ముమ్మరం చేసి సక్సెస్ అయిన బీజెపి అభ్యర్థి చేసిన పనులను గురించి చెప్పలేకపోవడం కనీసం దత్తత గ్రామానికి తెచ్చిన నిధులెంత అనే ప్రశ్నకు సమాధానం చెప్పలేక దేశంలో మోడీ ఉండాలని మోడీ పేరు చెప్పి ప్రచారంతో చేసుకునే పనిలో ఉన్నారు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో అనుకున్నంత ఆశాజనకంగా పరిస్థితి లేకపోవడంతో ప్రచారంలో ఎలా ముందుకెల్లాలనే మీమాంసలో మూడు పార్టీలు మల్లగుల్లాలు పడుతున్నారు.

# ఇద్దరు ఎస్ఐలు ఇద్దరు కానిస్టేబుల్ లు సస్పెండ్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో ఇద్దరు ఎస్ఐలు, ఇద్దరు కానిస్టేబుల్లను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 1 ఐజీ ఎ. వి రంగనాథ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో నమోదైన గంజాయి కేసులో అలసత్వంగా వ్యవహారించినట్లుగా జగిత్యాల ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అందజేసిన విచారణ నివేదిక ఆధారంగా ఎస్ఐ జి. మనోహర్ రావు, ఎస్ఐ ఎ. తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ బి. రవీందర్ రెడ్డి, కానిస్టేబుల్ టి. నరేందర్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



# డిప్టేషన్‌లో ల్యాబ్ టెక్నీషియన్.

## - పరీక్షలు లేకుండానే వైద్యం. -ఆందోళనలో మండల ప్రజలు.

## - పరీక్షల చేసి వైద్యం అందించాలని డిమాండ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ ను డిప్టేషన్ లో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపడంతో కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజలు పరీక్షల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేసవి కాలం కావడంతో స్థానికంగా వ్యవసాయం చేసుకొని జీవనం కొనసాగించే ప్రజలు కాల్వ శ్రీరాంపూర్ మండల పరిధిలో అత్యధికంగా ఉంటారు. వ్యవసాయ పనులకు వెళ్లి అనారోగ్యానికి గురై చికిత్స కోసం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తే ల్యాబ్ టెక్నీషియన్ డిప్టేషన్ పై మూడు రోజులు సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తించడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొంటున్నారు. వారంలో మూడు రోజులు శ్రీరాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, మరో మూడు రోజులు గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జ్వరంతో, ఇతర వ్యాధులతో బాధపడుతు ఆసుపత్రికి చికిత్స కోసం రాగ ఈరోజు ల్యాబ్ మూసివేయబడిందని, పరీక్షలు బయట చేసుకొని రండని సమాధానం చెప్పడం అతిశయోక్తి కలుగుతుందని ప్రజలు వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి డిప్టేషన్ రద్దు చేయించి యధావిధిగా విధులు నిర్వర్తించే విధంగా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గతంలో శ్రీరాంపూర్ ఆసుపత్రి అంటేనే చుట్టూ నలుమూలల నుండి వైద్యం



కోసం వచ్చేవారని, ఉమ్మడి జిల్లాలోనే పేరుగాంచిన ఆసుపత్రి రానురాను అభివృద్ధి చెందడం పక్కకు పెడితే కుంటుపడే పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో 30 పడకల ఆసుపత్రిని, ఆరు పడకల ఆసుపత్రిగా కుదించారంటే పాలకుల పరిపాలనకు అద్దం పడుతుంది. ఆసుపత్రికి వైద్యానికి వచ్చే దాదాపు ప్రతి ఒక్కరి రక్త నమూనాలు సేకరించి వైద్యం అందించడం పరిపాటి. కానీ ల్యాబ్ టెక్నీషియన్ లేకుండా పరీక్షలు నిర్వహించకుండా వైద్యం ఎలా అందిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుత పాలకులు దీనిపై శ్రద్ధ వహించి ఆసుపత్రిని యధావిధిగా 30 పడకల ఆసుపత్రిగా పునరుద్ధరించి, ల్యాబ్ టెక్నీషియన్ డిప్టేషన్ రద్దు చేయించి, అదేవిధంగా రక్త పరీక్ష, మూత్ర పరీక్షలు, తదితర ఛాంపిల్స్ సేకరించి జిల్లా కేంద్రానికి తరలించకుండా ఇక్కడే వాటి యొక్క ఫలితాలు వచ్చే విధంగా పూర్తిస్థాయిలో ల్యాబ్ ను ఏర్పాటు చేసి మండల ప్రజలకు సేవలు అందించే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



# బిజెపి పదేళ్ల పాలనలో తెలంగాణకు అన్యాయం

## రాహుల్ ప్రజాస్వామ్యవాది... మోడీ నియంత్రృత్వ వాది - ఖజానా ఖాళీగా ఉన్న ధైర్యంతో అభివృద్ధి పనులు - రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**సూర్య, హుజురాబాద్**

అమరవీరుల ప్రాణ త్యాగాలను అపహాస్యం చేసిన ప్రధాని మోడీ, తన 10 ఏళ్ల పాలనలో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని, అలాంటి వ్యక్తులు ఏ ముఖం పెట్టుకొని తెలంగాణలో ఓట్లు అడుగుతారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని వెంకట సాయి గార్డెన్ లో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ కేవలం వాగ్దానాలు చేసి వాటిని మర్చిపోయే పార్టీ బిజెపి అని, అభివృద్ధి పేరుతో కాకుండా మతం పేరుతో ప్రజల్లో విభేదాలు సృష్టించి తాము అధికారంలోకి రావాలని బిజెపి ప్రయత్నిస్తుందని అన్నారు. తెలంగాణ ఏర్పాటు దొంగ చాటుగా చేశారని ప్రధాని మోడీ పార్లమెంటులోనే అన్నారని, అలాంటి వ్యక్తి తెలంగాణకు వచ్చి ఓట్లు అడిగే హక్కు ఎక్కడిదని అన్నారు. ఎంపీగా బండి సంజయ్ కరీంనగర్ నియోజకవర్గానికి ఏం అభివృద్ధి చేశాడో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం గుడులు కట్టిస్తా, మసీదులు తవ్విస్తా అనడం తప్ప ప్రజల కోసం ఏం చేశాడో చెప్పాలని ఆయన అన్నారు. రాముని పేరు చెప్పి ఈ ఎన్నికల్లో లబ్ది పొందాలని బిజెపి ప్రయత్నిస్తుందని దానిని ప్రజలు తిరస్కరించాలని అన్నారు.

**నేను రాముని భక్తుడినే.....!**

బిజెపిలో ఉన్నవారే రాముడి భక్తులుగా ప్రచారం చేసుకోవడం దారుణమని, నేను రాముడి భక్తుడినేనని, కాంగ్రెస్ హయాంలోనే అయోధ్యలో శిలాన్యాస్ జరిగిందని అన్నారు. అపర భద్రాద్రి లాంటి ఇల్లందకుంటకు కేంద్రం నుండి ఎన్ని నిధులు తెచ్చారో బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఉన్నప్పటికీ తెలంగాణలోని



వేములవాడ రాజన్న గుడికి, కొండగట్టు అంజన్న గుడికి, ఇల్లందకుంట రామన్న గుడికి ఎన్ని నిధులు ఇచ్చారో చెప్పాలని ఆయన అన్నారు. నేను వెజిటేరియన్ రామ భక్తుడిని, బండి సంజయ్ నాన్ వెజిటేరియన్ రామ భక్తుడు. నేను ఎంపీగా ఉన్న సమయంలోనే కరీంనగర్ లో పాస్ పోర్ట్ కార్యాలయం హుజురా బాద్ ఆసుపత్రి హైవే రోడ్డు ఇంకా అనేక అభివృద్ధి పనులు చేశామని, నేను చేసిన పనులను తనవిగా చెప్పుకోవడం వారి దౌర్భాగ్యం అని అన్నారు. టిఆర్ఎస్ ఎంపీగా పనిచేసిన వినోద్ కుమార్ కరీంనగర్ నియోజకవర్గానికి ఏమీ చేయలేదని అన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మానకొం డూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసరావు, కరీంనగర్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, కోడూరు సత్యనారాయణ గౌడ్, కరీంనగర్ ఇంచార్జ్ పురమళ్ళ శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ సమ్మిరెడ్డి, పత్తి కృష్ణారెడ్డి, సొల్లు బాబు, సారంగపాణి, సాయిల రవి, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యం వల్లే గర్భిణీ స్త్రీ మృతి

## - ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గర్భిణీ స్త్రీలు పేద రోగులు వివిధ రోగాలతో ప్రైవేట్ హాస్పటలకు ఆశ్రయిస్తే సకాలంలో వైద్యులు వైద్యం అందించకపోవడం వల్ల రోగులు చనిపోతున్నా వైద్య అధికారులు పట్టించుకోవడం లేదని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ ఆరోపించారు. బుధవారం రోజున శ్రీలత నర్సింగ్ హెూమ్ లో మరణించిన శిరీష అనే గర్భిణి మహిళ మృతి పై విచారణ జరిపించాలని ఆసుపత్రిని వెంటనే సీజ్ చేయాలని కోరుతూ బుధవారం రోజున ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ కరీంనగర్ మండలంలోని తీగలకుంటపల్లికి చెందిన వర్షిని పురిటి నొప్పులు రావడంతో ప్రసూతి కోసం నగరంలోని శ్రీలత మెటర్నటి నర్సింగ్ హెూమ్ ప్రైవేట్ ఆసుపత్రిలో వారం క్రితం అడ్మిట్ అయిందని కాగా డెలివరీ చేసిన ఆరు రోజులకే ఆపరేషన్ వికటించి మహిళా మృతి చెందిందని వారు ఆరోపించారు. సోమవారం వరకు ఆరోగ్యంగానే ఉన్న వర్షిని డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల నిన్న మరణించడం దిగ్భ్రాంతికలిగించిన విషయమని డాక్టర్ల నిర్లక్ష్యమే దీనికి నిదర్శనమన్నారు. సంబంధిత డాక్టర్లను ఆమె మృతి గల కారణాలను అడిగితే వివరణ ఇవ్వకుండా దాటవేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నర్సింగ్ హెూమ్, మల్టీ స్పెషాలిటీ సూపర్ స్పెషాలిటీ సంతాన సాఫల్య కేంద్రాలు లాంటి రకరకాల పేర్లు పెట్టి అర్హులైన వైద్యులు లేకుండా వారి యొక్క పట్టికలో అర్హులైన వైద్యులు ఉన్నారని చూపిస్తూ రోగులను ఆర్థిక దోపిడీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. పార్కింగ్ స్థలాలు ఫైర్ సేఫ్టీ, హాస్పటల్ అనుమతులు అర్హులైన వైద్యులు లేకున్నా హాస్పటల్ నడుపుతున్నారని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన నేటి వరకు ఆస్పత్రిలు తనిఖీ నిర్వహించకపోవడం వల్ల ప్రైవేట్ ఆస్పత్రిలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి సకాలంలో వైద్యం అందక రోగులు చనిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారి బంధువులు లతా నర్సింగ్ హెూమ్ ముందు ఆందోళనలు నిర్వహిస్తే గుట్టు చప్పుడు కాకుండా చనిపోయిన మహిళ బంధువులకు డబ్బులు ఇచ్చి సెటిల్మెంట్లు చేస్తున్న పరిస్థితి జిల్లా కేంద్రం నెలకొల్పిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితులు రావద్దంటే ముందస్తుగా వైద్యాధికారులు ఒక తనిఖీ బృందమ్ ఏర్పాటుచేసి నిజనిర్ధరణ కమిటీ పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై



ఆసుపత్రులను సీజ్ చేస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని ఆయన అన్నారు. కరీంనగర్ నగరంలో విచ్చలవిడిగా అర్హులు లేని వైద్యులు ప్రైవేట్ హాస్పిటల్లో నెలకొల్పి వైద్యాన్ని వ్యాపారంగా నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా శ్రీ లత నర్సింగ్ హెూమ్ ఆదర్శ హాస్పిటల్ లో చనిపోయిన బాలింత మహిళ ఎలా చనిపోయిందో న్యాయవిచరణ జరిపి ఇటువంటి సంఘటనలు పునరుద్ధం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా అధికారులను కోరారు. జిల్లా వైద్యాధికారులు ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో కుమ్మక్కై చర్యలు తీసుకోవడం లేదని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వెంటనే శ్రీలత నర్సింగ్ హెూమ్ సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చెంచాల మురళి, శ్రీనివాస్, నరేష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి

**సూర్య, రాయికల్**



మండలంలోని రామాజీపేట గ్రామంలో మోదీ తోనే అభివృద్ధి అనే కార్యక్రమం చేపట్టి, గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు గ్రామ నాయకులు. ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామ అధ్యక్షుడు బోయిని నరేందర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో కేంద్ర నిధులు అనేక సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధికి తోడ్పడుతున్నాయని, మోడీతోనే దేశ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షులు ఎనుగంటి నాగరాజు, ఇద్దాం గంగిరెడ్డి, గ్రామ నాయకులు కోల శంకర్, కంటే భూమేష్, మూడ పెల్లి రమేష్, ఇద్దాం స్వామి రెడ్డి, దొంతుల ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పూసాలలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాలలో గురువారం శ్రీ భూదేవి సహిత బొడ్రాయి మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. పూసాల కు చెందిన పద్మశాలి సంఘం జిల్లా నాయకులు వలస నీలయ్య తన తల్లిదండ్రులు వలస వీరేశం-కాంతమ్మల జ్ఞాపకార్థం లక్షా ఇరవై వెయిల ఖర్చుతో బొడ్రాయి విగ్రహాలు వితరణ చేసి గ్రానైట్ రాయితో ఫాట్ పాం నిర్మాణం చేపట్టినారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు గూడ రమేష్ శర్మ, గుర్రాల శ్రీనివాస్, పురం ప్రేమ్ చందర్ రావు, ఉష్ణం రవి, వేగోలం అబ్బయ్య గౌడ్, తిరుపతిరెడ్డి, తిరుపతి, సతీష్, పురం రమణ, సతీష్, కల్వల శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, వేగోళం శంకర్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మల్యాల ఇంఛార్జ్ ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన పోతాని రవి

**సూర్య మల్యాల**



మల్యాల ఇంఛార్జ్ ఎంపీపీ గా పోతాని రవి గురువారం మండల పరిషత్ కార్యాలయంలోబాధ్యతలను చేపట్టారు గతంలో ఎంపీపీగా పనిచేసిన మిట్టపల్లి విమల పై ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాసం తీర్మానం పెట్టడంతో ఈనెల 2న అవిశ్వాసం నెగడంతో జిల్లా పరిషత్ ఆదేశాల మేరకు ప్రస్తుతం వైస్ ఎంపీపీగా ఉన్న పోతాని రవి ఇంచార్జ్ ఎంపీపీగా బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా అయన కు ఎంపిటిసిలు మాజీ సర్పంచులు నాయకులు మర్యాదపూర్వంక కలిసి శుభాకాంక్షలు తెలిపారు

## ఆక్రమణలపై అధికారుల విచారణ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని గంగన్ కుంట కు చెందిన భూమి ఆక్రమణ చెందిందని పలువురు అధికారులకు ఫిర్యాదు చేయడంతో గురువారం హుజురాబాద్ రెవెన్యూ అధికారులు విచారణ జరిపారు. గంగన్ కుంట వద్దకు వచ్చి రెవెన్యూ రికార్డుల ప్రకారం భూమి ఎంత ఉంది అనేది విచారణ చేశారు. పూర్తి విచారణ తర్వాత హద్దులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాగా హుజురాబాద్ లోని పలు గుంటల, చెరువుల భూములు కొంతమంది ఆక్రమిస్తున్నారని, వాటిని కూడా రెవిన్యూ అధికారులు పట్టించుకోవాలని హద్దులు ఏర్పాటు చేయాలని పలువురు కోరారు.

## ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని రక్షించిన లేక్ పోలీసులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన మేడిచెలిమెల శ్రీనివాస్ (26)అనే వ్యక్తి కుటుంబ సమస్యల కారణంగా మానేరు డ్యామ్ వద్దకు వచ్చి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఆ సమయంలో పెట్రోలింగ్ లో ఉన్న లేక్ పోలీసులు అతనిని గమనించి రక్షించారు. అనంతరం అతనికి కౌన్సెలింగ్ ఇచ్చి సోదరుడికి అప్పగించారు. లేక్ పోలీసులు ,ఆర్సీ ఎ.సురేష్ రక్షించిన వారిలో ఉన్నారు.

## మాజీ సైనికుల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

**సూర్య, సెంటినరీ కాలనీ**



శ్రీ చైతన్య డిఫెన్స్ స్పోర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో డిఫెన్స్ మరియు పారామిలిటరి విభాగాలలో ఉద్యోగాల కొరకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు 8 మంది డాక్టర్స్ మరియు మాజీ సైనికుల ఆధ్వర్యంలో ఈ నెల 20 వ తేదీన దాదాపు 18 రకాల మెడికల్ టెస్టులు పూర్తిగా ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని అకాడమి ప్రిన్సిపల్ పల్లె శ్యాం సుందర్ రెడ్డి తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని 10 వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పూర్తి అయిన విద్యార్థులు మరియు ఆర్.పి.ఎఫ్, పారామిలిటరి, డిఫెన్స్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న ప్రతి ఒక్క అభ్యర్థి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గోదావరిఖనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెడికల్ టెస్ట్ లు చేయబడున ని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం 8309435264, 9055644400, 8886304040, 9652615525 నెంబర్లకు సంప్రదించగలరని తెలిపారు.

## సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

### - బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ప్రజలకు ఇచ్చి ప్రజల మనోభావాలతో చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ప్రజలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పాటై ఇన్నిరోజులు గడుస్తున్నా కానీ, ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని మరిచి, గత ప్రభుత్వం చేసిన పొరపాటు వల్లే పథకాల అమలులో జాప్యం జరుగుతుందనడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల అవసరాలను తీర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా వారిని ఎన్నో రకాలుగా ఇబ్బంది పెడుతుందని, ఇప్పటికీ బోనస్ ప్రకటించకపోవడం సిగ్గుచేటన్నారు. కరీంనగర్ అభివృద్ధి జరగాలంటే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ఉరివేసుకొని యువకుని ఆత్మహత్య

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జీవితంమీద విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న సంఘటన కరీంనగర్ రూరల్ మండలం ఆరేపల్లి గ్రామంలో జరిగింది. పోలీసులు, కుటుంబీకుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గంట్ల మనీష్ రెడ్డి(31)సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా ఇంటి వద్దనే పని చేస్తున్నాడు. గత కొంత కాలంగా మానసిక స్థితి సరిగా లేదని, బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో సూసైడ్ నోట్ వ్రాసి ఆత్మహత్య చేసుకున్నడు. గురువారం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు వెళ్లి చూడగా ఉరి వేసుకొని మరణించి వున్నాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కరీంనగర్ రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బి.సి. సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడిగా నాగరాజు.

**సూర్య, రాయికల్**



బీసీ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడిగా కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన తునికి నాగరాజును నియమించినట్లు మండల అధ్యకులు బండారి సాయిరాజ్ గౌడ్ తెలిపారు. బిసి సంక్షేమం కోసం సామాజిక సేవ రంగాలలో నిరంతరం కృషి చేస్తున్న నాగరాజ్ సేవలు అభినందనీయం అని, ఆయన సేవలు గుర్తించి మండల బాధ్యతలు అప్పగించిన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సామల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం వ్యాపారిపై కేసు నమోదు

**సూర్య, హుజురాబాద్.**

ఇటీవల పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ 350 క్వింటాళ్ల బియ్యం లారీలో గుజరాత్ కు తరలిస్తున్న వ్యాపారిపై గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. పరకాల నుండి గుజరాత్ కు లారీలో తరలిస్తున్న బియ్యాన్ని పోలీసుల తనిఖీల్లో పట్టుకున్నారు. కాగా బియ్యం పిడిఎస్ బియ్యమా? లేక వేరే బియ్యమా ..? అని సివిల్ సప్లై శాఖ అధికారులకు అప్పగించగా వారు ఆ బియ్యాన్ని టెస్టుకు పంపించారు . ఆ పరీక్షలో అవి పిడి ఎస్ బియ్యమని తేలడంతో వ్యాపారిపై 6a కింద పోలీసులు కేసు నమోదు చేశారు. బియ్యాన్ని ప్రభుత్వానికి స్వాధీనం చేశారు

## బిజెపి విజయం కోసం కృషి చేయాలి

### - గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య, హుజురాబాద్. 45**



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్లో బిజెపి విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన హుజురాబాద్ పట్టణంలో కార్యకర్తల సమావేశం లో మాట్లాడుతూ... మూడోసారి ప్రధానిగా మోడీ కావడానికి బిజెపి కార్యకర్తలు అంతా శక్తివంచన లేకుండా కృషి చేయాలని కరీంనగర్లో బండి సంజయ్ విజయం కోసం పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారి డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, జిల్ల ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యంరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తో సాధ్యం

## - కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య మెట్‌పల్లి**

అన్ని వర్గాల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీ తో సాధ్యం అవుతుందని కాంగ్రెస్ పార్టీ లో అందరికి సముచిత స్థానం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు..గురువారం పట్టణా నికి చెందిన దళిత నాయకుడు బర్ల సాయన్న బీ ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన మిత్ర బృందం తో కాంగ్రెస్ పార్టీ లో చేరగా జీవన్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. తెలుగు దేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి తెలంగాణ ఉద్యమ సమయంలో టీ ఆర్ ఎస్ లో చేరి ఇప్పుడు ఆ పార్టీకి రాజీనామా చేసిన దళిత నాయకుడు అందరికీ దగ్గరి వ్యక్తి బర్ల సాయన్న కాంగ్రెస్





పార్టీలో చేరడం మంచి పరిణామం అన్నారు. అందరీ సహకారంతో నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు, మహిళా, దళిత పక్షపాతి, భారతీయ జనతా పార్టీ తను నిర్ణయించే మద్దతు ధరకు చట్ట బద్దత కల్పించలేకపోయింది, దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు మద్దతు ధరకు చట్ట బద్దత కల్పిస్తుంది. రాష్ట్రంలో రాబోయే ఖరీఫ్ సీజన్ వరకు పంట రుణమాఫీ చేస్తామని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసింది.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పిస్తాం. చెక్కర కర్మాగారాన్ని కాంగ్రెస్ పార్టీ తెరిపించి తీరుతుందని ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని తెలిపారు. ఎంపీ ధర్మపురి అరవింద్ రైతులను నమ్మించి మోసం చేశాడని, ధర్మపురి అరవింద్ ఇచ్చిన హామీలు ఎక్కడ నెరవేర్చాడో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఇందూరు గడ్డ మీద పసుపు బోర్డు ఏర్పాటు చేసి తీరుతాం అన్నారు. అరవింద్ కు కాలం చెల్లిందని. ప్రజలు, రైతులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి (జీవన్ రెడ్డి) ని పార్లమెంట్ ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపిస్తారని దీమ వ్యక్తం చేశారు. గల్ఫ్ బాధితులకు ఎన్నారై ఫోరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. బీడీ కార్మికులను ఆదుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు, కృష్ణారావు, కొమిరెడ్డి కరమ్ చంద్, ఆకుల లింగారెడ్డి, విజయ్ ఆజాద్, జెట్టి లింగం, మహ్మద్ ఖుతుబొద్దీన్ పాషా, మహ్మద్ శాఖీర్ సిద్ధికి, పూదరి నర్సగౌడ్, నేరేళ్ళ దేవేందర్, అల్లూరి మహేందర్ రెడ్డి, కొంతం రాజం, గోపిడి జీవన్ రెడ్డి, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, దేసెట్టి జీవన్, అందే మారుతి, తుమ్మనపెల్లి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# రెట్టింపు మెజారిటీ తో బండిసంజయ్ ని గెలిపిద్దాం

## - ప్రతీ ఒక్క ఓటర్ ను కలవాలి - బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ

**సూర్య తిమ్మాపూర్**

గ్రామాల్లోని ఇంటింటికి తిరుగుతూ ప్రతీ ఒక్క ఓటర్ ను కలవాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో మానకొండూర్ నియోజకవర్గ స్థాయి బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జయశ్రీ మాట్లాడుతూ భారత దేశ సంక్షేమం కోసం నరేంద్ర మోదీ అమలుచేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు వివరించాలని కోరారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేసిన అభివృద్ధి పనులను కూడా వివరించాలని పేర్కొన్నారు.దేశ భవిష్యత్ కోసం మోదీ చేస్తున్న కార్యక్రమాలను గ్రామాల్లోని వివిధ పార్టీలకు సంబందించిన వారికి వివరించి వారిని కూడా బీజేపీ కి ఓటు వేసేలా సంసిద్దులను చేయాలని కోరారు.గతంలో



సాధించిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లను సాధించి బండి సంజయ్ ను ఎక్కువ మెజారిటీ తో గెలిపిద్దామని అన్నారు.బీజేపీ లో చేరడానికి సుముఖంగా ఉండేవారితో మాట్లాడి పార్టీలోకి చేర్పించుకునేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కార్యకర్తలకు పని విభజన చేసి బూత్ ను పటిష్టపరచాలని కోరారు.నేదునూర్ గ్రామానికి సంబందించిన బిసి యువజన మండల అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు కాల్వ మల్లేశం కు కండువా కప్పి పార్టీ లోకి చేర్చుకున్నట్లు మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు కోమల ఆంజనేయులు,ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, మాజీ ఎంపీపీ దొంగల రాములు,రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి,సాయిని మల్లేశం,అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య,వివిధ మండలాల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,నగునూరి శంకర్,రాపాక ప్రవీణ్,ఎనుగుల అనిల్,కొలిపాక రాజు,జిల్లా నాయకులు మియ్యాపురం లక్ష్మణాచారి, మావురపు సంపత్, ఎర్రోజు లక్ష్మణ్,కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బామాండ్ల రాజు, పున్నం అంజయ్య పాల్గొన్నారు.

# జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

## - పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా సమీర్ నైరంతర్యా

## - సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో అభ్యర్థుల ఎన్నికల ప్రచార ఖర్చులు పరిశీలించేందుకు ఎన్నికల కమీషన్ కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు జిల్లాకు చేరుకున్నారు. భారత ఎన్నికల కమీషన్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా సమీర్ నైరంతర్యా ను ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమించడం జరిగింది. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తన చాంబర్ లో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకులతో ప్రత్యేకంగా సమావేశ



మయ్యారు. జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ బృందాలు వాటి పనితీరు తదితర అంశాలను కలెక్టర్ ఎన్నికల పరిశీకులకులకు వివరించారు. అనంతరం సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని ఎన్నికల వ్యయ పరిశీలకులు పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పరిష్కరిస్తున్నామని కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు . ఈ కార్యక్రమంలో డి.సి.ఓ. శ్రీమాల, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. శ్రీనివాస్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, సోషల్ మీడియా ఇంచార్జీ నరహరి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ బావిలో పడి యువతి మృతి

**సూర్య, వీణవంక**

త్రాగు నీటి కై వెళ్లి ప్రమాదవశాత్తూ వ్యవసాయ బావిలో పడి యువతి మృతి చెందిన సంఘటన గురువారం వీణవంక మండలంలోని గంగారం గ్రామంలో జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.... నెల్లూరు జిల్లా కందుకూరు వాస్త్యవ్యులైన దేవరకొండ శ్రీనివాస్ కుటుంబం బాతులు పెంపకం సాగిస్తూ సంచార జీవనం కొనసాగిస్తున్నాడు. అందులో భాగంగా వీణవంక మండలంలోని గంగారాం గ్రామ శివారులో చెరువు పక్కన బాతులను పెంచుతున్న క్రమంలో గురువారం మధ్యాహ్నం అతని కుమార్తె పార్వతి (13) ఎండ తీవ్రత కు త్రాగునీటి కోసం గ్రామ శివార్ లో గల గూడేపు తిరుపతి రెడ్డి వ్యవసాయ బావిలో నీరు త్రాగుటకు దిగగా ప్రమాదవశాత్తూ నీటిలో మునిగిపోవడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించి బావిలోని నీటిని ఫైర్ ఇంజన్ సహాయంతో బయటికి తీసే సరికి మృతి చెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి. తిరుపతి తెలిపారు.

# సంక్షేమ వసతి గృహం తనిఖీ

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలో అద్దె భవనంలో కొనసాగుతున్న సంక్షేమ వసతి గృహాన్ని గురువారం జిల్లా షెడ్యూల్ కులాల సహాయ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి తనిఖీ చేశారు. చందుర్తి మండల కేంద్రంలో పురాతన అద్దె భవనంలో ఉన్న సంక్షేమ వసతి గృహాన్ని మరో అద్దె భవనంలోకి మార్చుటకుపరిశీలించారు,అలాగే లింగంపేట గ్రామానికి చెందిన పురుగుల ప్రశాంత్ అనే యువకుడు విదేశీ విద్యకు 20 లక్షల ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకోగా లింగంపేట గ్రామంలో జిల్లా అధికారి విజయలక్ష్మి సర్టిఫికెట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ రవీంద్ర స్వామి ఉన్నారు.



# అగ్నిప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణంలో పలు పెట్రోల్ బంక్ లలో గురువారం అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందనీ పెద్దపల్లి అగ్ని మాపక అధికారి డి.శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని వి.ఎల్.జి మల్లేశం, విజయలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్, శ్రీ రాజరాజేశ్వర ఫిల్లింగ్ స్టేషన్, జకోటియా ఫిల్లింగ్ స్టేషన్ నందు అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఏర్పాటు చేసిన ఫైర్ సేఫ్టీ సిస్టమ్ ను పరిశీలించి, అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన పరికరాలు నిబంధనల మేరకు అందుబాటులో ఉంచుకోవాలని, అగ్ని ప్రమాదాల నేపథ్యంలో వాటిని వినియోగించాల్సిన తీరుపై సిబ్బందికి అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రికల్ ఫైర్ జరిగినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించడం జరిగిందనీ తెలిపారు. పెట్రోల్ పంపులలో పనిచేసే సిబ్బందికి ఫైర్ ఎక్స్టింగిషర్లు ఎలా వాడాలో పూర్తిగా తెలిసి ఉండాలని, దీనికి సంబంధించి యాజమాన్యం పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ మహేందర్ రెడ్డి, డ్రైవర్ ఆపరేటర్ జి.శ్రీనివాస్ , పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక సిబ్బంది శ్రావణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, హోమ్ గార్డు ఎండి. అజ్జు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్ కు పిచ్చి పట్టినట్లుంది

**- సుప్రీంకోర్టునే అవమానించేలా పొన్నం మాట్లాడతారా? పొన్నం వ్యాఖ్యలను న్యాయస్థానం సుమోటోగా తీసుకోవాలి**

**- మంత్రి పొన్నంపై బీజేపీ నేతలు ఎస్.కుమార్, సంగప్ప, గుగ్గిళ్ల ఫైర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పొన్నం ప్రభాకర్ కు పిచ్చి పట్టినట్లుంది... అందుకనే సుప్రీంకోర్టునే అవమానించేలా పొన్నం మాట్లాడుతున్నడని బీజేపీ నేతలు ఎస్.కుమార్, సంగప్ప, గుగ్గిళ్ల రమేష్ అన్నారు.లిక్కర్ స్కాం నిందితుడు వ్యాపారవేత్త శరత్ చంద్రారెడ్డి బీజేపీకి రూ.500 కోట్ల విలువైన ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇవ్వగానే బెయిల్ వచ్చిందంటూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ తీవ్రంగా స్పందిస్తూ గురువారం కరీంనగర్లోని ఎంపీ కార్యాలయంలో ఎస్.కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, కుమ్మరి శంకర్, కరండ్ల మధుకర్, రమణారెడ్డి, సొల్లు అజయ్ వర్మ తదితరులు ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ కుమార్ మాట్లాడుతూ"కాంగ్రెస్ రాష్ట్ర నేతలు అధికారం ఉంది కదా అని అడ్డగోలుగా మాట్లాడు తున్నారు. చివరకు సుప్రీంకోర్టుపై కూడా మాట్లాడే పరిస్థితి వచ్చింది. మంత్రి పొన్నం ప్రభాకర్ న్యాయ వ్యవస్థపై కూడా అభాండాలు మోపుతు న్నారు.. తన స్థాయికి మించి బీజేపీ నేతలపై మాట్లాడుతున్నారు. బూతులు మాట్లాడితే, తిడితే పేరొస్తుందనుకుంటే పొరపాటు. బీఆర్ఎస్ నేతలు



కూడా గతంలో ఇట్లనే మాట్లాడితే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో తెలుసుకోవాలి. కాంగ్రెస్ నేతలది కూడా బీఆర్ఎస్ యూనివర్శి టీలోనే చదువుకున్న ట్లున్నారు.. లిక్కర్ స్కాంలో నిందితుడు శరత్ చంద్రారెడ్డి రూ.500 కోట్ల విలువైన ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇచ్చినందుకు ప్రతిఫలంగానే బెయిల్ వచ్చిందని పొన్నం మాటా ్డటం సిగ్గు చేటు. ఎలక్ట్రోరల్ బాండ్స్ కు, బెయిల్ కు సంబంధ మేంది? పొన్నం వ్యాఖ్యలను న్యాయ వ్యవస్థ సీరియస్ గా తీసుకోవాలి%ా% కరీంనగర్ ఎంపీ ఎన్నికల్లో బండి సంజయ్ 4 నుండి 5 లక్షల మెజారిటీతో గెలవబోతున్నారని తేలడంతో పొన్నంకు భయం పట్టుకుంది. కాంగ్రెస్ నుండి అభ్యర్థే కరువయ్యారు. ఈ ఆందోళనతోనే పొన్నం ఇష్టమె ్చి నట్లుగా మాట్లాడుతున్నరు. దేశంలో ఏ సర్వే చూసినా నరేంద్రమోదీ ప్రభుత్వానికి 400 సీట్లు వస్తాయని తేలడంతో కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నరు."అని వ్యాఖ్యానిం చారు. అనంతరం సంగప్ప మాట్లాడుతూ.. "ఎవరైనా మంత్రి అయితే వారి గౌరవం పెరిగేలా వ్యవహరి స్తారు.. కానీ పొన్నం ప్రభాకర్ మాత్రం మంత్రి కాగానే తన స్థాయిని తానే తగ్గించుకునేలా మాట్లాడుతున్నరు. బీజేపీపైన, మోదీపైన, ఎంఎ ీపైన అడ్డగోలుగా మాట్లాడుతున్నరు.. పొన్నం ప్రభాకర్ నీ స్థాయి ఏమిటో కరీంన గర్ ప్రజలను అడిగితే తెలుస్తుంది. కరీంనగర్ లో నీకు రాజకీయ భవిష్యత్తు లేదని తెలిసి.. హుస్నాబాద్ పారిపోయి నవనీ అన్నారు. గుగ్గిళ్ల రమేశ్ మాట్లా డుతూ "బండి సంజయ్ చేసిన పోరాటాలవల్లే ఈరోజు కేసీఆర్ సర్కార్ ను ప్రజలు గద్దె దింపారు. గుడ్డిలో మెల్లగా పొరపా టున కాంగ్రెస్ అధికారంలోకి వచ్చారు.. అంతే తప్ప గత ఐదేళ్లలో ఏనాడూ కాంగ్రెస్ కానీ, పొన్నం కానీ పోరాటాలు చేయలేదు పైగా పొన్నం బీఆర్ఎస్ తో కుమ్మక్కై చీకటి ఒప్పందాలు చేసుకుని పనిచేస్తుఎ్నారు.. కరీంనగర్ ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కాంగ్రెస్ నుండి డమ్మీ అభ్యర్థిని నిలబెడుతున్నారు.. ఎవరెన్ని కుట్రలు చేసినా బండి సంజయ్ 4 లక్షల బంపర్ మెజారిటీతో గెలవడం తథ్యం 'అని పేర్కొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిన గుంత

**ప్రమాదకరంగా మారిన గుంత...! వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు...!!**

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ గుడి ప్రధాన రహదారి నుండి రాంమందిరం వీధికి వెళ్లే దారిలో మూల మలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న పెద్ద గుంతను అధికారులు పట్టించుకోకుండా ఉండడంతో పాదచారులు, ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలకు గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యానికి ఈ గుంత నిదర్శనమని పలువురు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం జరిగిన శ్రీరామ నవమి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో రావడంవల్ల తోపులాటలో వృద్ధ దంపతులు ఈ గుంతలో పడి కాళ్లకు, చేతులకు తీవ్ర గాయాల పాలయ్యారు.ప్రతినిత్యం వేలాదిమంది పాద చారులు, ద్విచక్ర వాహన దారులు,కార్లు వెళుతుంటాయి. సోమ,శుక్ర ఆదివారాల్లో దేవాలయం వద్ద ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఈ వీధి నుండే ట్రాఫిక్ మళ్లిస్తారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు గానీ ఆర్ అండ్ బీ అధికారులు గానీ తక్షణమే స్పందించి పట్టణ ప్రజలు,యాత్రికులు ప్రమాదాల బారిన పడకుండా ఈ గుంత ను పూడ్చి వేయాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





## భూగర్భ జలాలు పెంపొందించడం మనందరి బాధ్యత....

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భూగర్భ జలాలను పెంపొందించడం మనందరి బాధ్యత అని, ఇందులో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ తో కలిసి ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో కురిసే ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టుకుని భూ గర్భ జలాలను పెంపొందించుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద వర్షపు నీటిని ఇంకేలా చేసేందుకు వీలుగా 19 స్పాట్లను గుర్తించి ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామని, వచ్చే వర్షాకాలం నాటికి ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

వాటర్ హార్వెస్టింగ్ లో భాగంగా మనమంతా ఇంకుడుగుంతలను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ డిపోలో విజిలెన్స్ అధికారుల విచారణ

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో గురువారం కరీంనగర్ విజిలెన్స్ అధికారులు విచారణ జరిపినట్లు తెలిసింది. హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీకాంత్ ఏసీబీకి పట్టుబడ్డ నేపథ్యంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీంతో గురువారం విజిలెన్స్ అధికారులు నలుగురు హుజురాబాద్ డిపోలో బాధితుడు రవీందర్ సెల్ ఫోన్ వాయిస్ రికార్డు ప్రకారం విచారణ జరిపారు. ఈ విచారణ అనంతరం నలుగురు ఉద్యోగులను ఆర్ ఎం కు సరెండర్ చేసినట్లు తెలిసింది. విజిలెన్స్ అధికారుల నివేదిక ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుంటారని కార్మికులు భావిస్తున్నారు.



## రైతుల కష్టాన్ని దోచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం....

**- బీజేపీ మండల అధ్యక్షులు పైడిపెల్లి శ్రీనివాస్ గౌడ్...**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ బీజేపీ బూత్ అధ్యక్షులతో కలిసి బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కాయ కష్టం చేసి, చెమటను పిండి పండించిన వరి ధాన్యానికి కాంగ్రెస్ ప్రభుత్వము తాలు తరుగు కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వము విఫలమైందని శ్రీనివాస్ అన్నారు. రైతుల నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యానికి 500 రూపాయలు బోనస్ కలిపి ఇవ్వాలని, కేంద్రాలలో సంచి తో కలిపి 40 కిలోల 700 గ్రాములు మాత్రమే వడ్లు జోకాలని బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అనేక మోసపూరిత హామీలను ఇచ్చింది.ముఖ్యంగా రైతులకు 2 లక్షల రుణమాఫీ,రైతులకు రైతు భరోసా కింద 15000 వేల రులు,మహిళలకు ప్రతి నెల 2500 రులు బ్యాంకులో వేస్తాం అన్నారు,ఇంకా రైతులు పండించే వరి ధాన్యం తాలు,తరుగు కట్టింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేస్తాం క్వింటాలుకు 500 రుల బోనస్ ఇస్తాం అని అనేక మోసపూరిత హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల ద్వారా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు పేద ప్రజల కోసం నిరంతరం ఆలోచించే నరేంద్ర మోదీ ని మరోసారి ప్రధాన మంత్రిని చేయడానికి కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న బండి సంజయ్ కమలం పువ్వుకు ఓట్లు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని మండల ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల మాజీ అధ్యక్షులు అచ్చ రవీందర్,బూత్ అధ్యక్షులు తుల్లెల వెంకటేశ్వర్లు, కాశవేని రమేష్, పెసరి పర్శరములు,దొంత కర్ణకార్,పొన్నం శ్రీకాంత్, గందే కుమార్,దుర్గం మహేష్,జీరవేణిన నవీన్,గంగిపల్లి శ్రీదర్, తదితరులు పాల్గొన్నారు

## ఆలయ కమిటీ చైర్మన్ కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన బొల్లపెల్లి కొమురయ్య గౌడ్ హనుమాన్ ఆలయ కమిటీకి 25 సంవత్సరాల కాలం లో 13 సంవత్సరాలు వైస్ చైర్మన్ గా, 12 సంవత్సరాలు చైర్మన్ గా సుదీర్ఘ కాలం సేవలందించారు. ఈ సందర్భంగా ఆలయ పాత, కొత్త కమిటీ సభ్యులు, గ్రామస్తులు కొమురయ్య కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు.



## కష్టపడే కార్యకర్తలకు పెద్దపీట వేస్తా

**- వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**

కార్యకర్తలే నా బలం... ఈ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారికి పెద్దపీట వేస్తానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని వెంకట సాయి గార్డెన్ లో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేసిన వారందరిని గుర్తుంచుకుంటానని, సీనియర్ల సలహాలతో యువకులకు పెద్దపీట వేస్తానని, అందరూ మీ ప్రాంతంలో మీరే నాయకులుగా భావించి మంచి మెజారిటీ తీసుకొని రావాలని, హుజురాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీకి లక్ష ఓట్లు సాధించి మంత్రి పొన్నం ప్రభాకర్ కు బహుమానంగా అందివ్వాలని ఆయన అన్నారు. కార్యకర్తలకు నేను అండగా ఉంటానని, నాకు అధిష్టానం అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఎన్నికల్లో బిజెపి వైఫల్యాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు వివరించి ఓట్లు రాబట్టాలని అన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదని, అసలు ఒక్కసారి కూడా అభివృద్ధి పనులపై పర్యటించలేదని ఆయన అన్నారు. ఆయన నిధుల నుండి ఈ ప్రాంతానికి ఏం పనులు చేశాడో చెప్పాలని, అప్పుడే ఓట్లు అడగాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం రాముని పేరుతో రాజకీయాలు చేయడం సరికాదని, అభివృద్ధి గురించి మాట్లాడాలని అన్నారు. బిజెపి తన పరిపాలన కాలంలో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉద్యోగాలు ఇవ్వక నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఎవరైనా నాయకులు ఎదిగితే వారిపై కేసులు పెట్టి జైల్లో తొయిస్తున్నారని అన్నారు. రాబోయే 20 రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి అభ్యర్థి విజయానికి పాటుపడాలని అన్నారు.

## సుద్దాలలో సినీ ఫైటర్ల సందడీ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం సుద్దాలలో గురువారం సినీ ఫైటర్లు రామ్ లక్ష్మణ్ లు సందడి చేశారు. విద్యార్థి సంఘాల రాష్ట్ర జేఏసీ ఛైర్మెన్, జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు ఎరవెల్లి జగన్ వివాహ రిసెప్షన్ కు హాజరైనా ఫైటర్లు నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాగా సినీ ప్రముఖులను చూడడానికి గ్రామస్తులు ఉత్సాహాన్ని కనపరిచారు. వారితో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.